

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం
+++

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ మంగళవారం 3-3-87 సంపుటం 73 సంచిక 325 పుటలు 8 వెల 90 పైసలు

భర్త వేధింపుతో యువతి ఆత్మహత్య

విజయవాడ, మార్చి 2 : భర్త వేధింపులో విరక్తిచెంది ఇక్కడి కొత్తపేటకు చెందిన యువతి ఆత్మహత్య చేసుకొన్న ఉదంతం తెలియవచ్చింది

బొమ్మన దుర్గ(16)కు మూడేళ్ళ క్రితం హరిశంకర్ అనే వ్యక్తితో వివాహమయింది. ఆమె స్వస్థలం పాత గుంటూరు. పిల్లలు ఇంకా కలగలేదు. ఎర్రి ఆమెను సరిగా చూసేవాడుకాదనీ, లక్ష్యగాడు వరదట వేధిస్తూ వుంచేవని ఇన్స్పెక్టరు శ్రీ పరీదు చెప్పారు.

ఆమె విసుగుచెంది ఉరిపోసుకొని ప్రాణాలు తీసుకొన్నది

హరిశంకర్ మునిసిపల్ వాటర్ వర్క్స్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ ఉంటాడట

పోలీసులు శవాన్ని పరీక్షార్థం పంపించి దర్యాప్తు చేస్తున్నారు.

2వ టౌను ఎస్ ఐ, శ్రీ శ్రీరాములు దర్యాప్తు చేస్తున్నారు.

టెలివిజన్ ప్రభావంతో తమ్ముని కాల్చిన అన్న

మాడ్రిడ్, మార్చి 2 : టెలివిజన్‌లో పిల్లలు ఒకరిపై నురొకడు కాల్పులు సాగిస్తున్నాడు ఇంటర్లో అది చూస్తున్న పదేళ్ళ బాలుడు తండ్రి తుపాకిని తీసుకుని ఆరేళ్ళ తమ్ముడివికాల్చిచంపాడని ఇక్కడికు సమాచారం అందింది.

స్పెయిన్ దీనిలో ఈ ఘోర సంఘటన జరిగింది. పోలీసు అధికారి పెద్దకొడుకు తండ్రి పిస్తోలుతో తమ్ముని కాల్చాడు. ఆ సమయంలో ఆ పోలీస్ అధికారి తన పిస్టలు లేకుండానే విధినిర్వహణలోఉన్నాడు. ఇది టెలివిజన్‌చూసి ఉత్తేజితుడయిన బాలుడు ఆమాయకత్వంతో చేసిన ఘనకార్యం.

పదేళ్ల వయొలిన్ విద్వాంసుడు

బెల్‌గ్రేడ్, మార్చి 2 : పదేళ్ల బాలుడు వయొలిన్‌సంగీతవిద్వాంసుడై ప్రపంచ ఖ్యాతి వహించాడు. ఇతడు యుగోస్లావియా దేశీయుడు. పేరు స్టెఫాన్ మిలెంకోవియా.

వేదికపైకెక్కగానే ప్రేక్షకులంతాలేచి నిలబడికరతాళధ్వనులు చేయడమేగాక "ఈ బాలుడు పనానిని అంత ప్రఖ్యాత విద్వాంసుడవుతాడు", అని వ్యాఖ్యానించడం తడ్డు సగానిని ఇటలీలో 19వ శతాబ్దంలో ప్రపంచ ఖ్యాతి వహించిన వయొలిన్ విద్వాంసుడు,

స్టెఫాన్ మూడేళ్ళ ప్రాయంలో వుండగానే అతడి తండ్రి జోరాన్ వయొలిన్ శిక్షణ ప్రారంభించాడు, "నా కల ఈనాటికి ఫలించింది" అని జోరాన్ మిత్రులతో అంటుంటాడు.

అసలు వీరిది సంగీత విద్వాంసుల కుటుంబమే. స్టెఫాన్ ఇప్పటికి 400కు పైగా రచనలు జరిపాడు. అమెరికా, రష్యా, ఇటలీ, స్పెయిన్, స్విట్జర్‌లాండ్, బెల్జియం, చెకోస్లావాకియా ఆస్ట్రేలియాలలో కూడా తన రికార్డులు జరిపి లక్షలాది ప్రేక్షకుల అభిమానం పొందగలిగాడు.

మున్సిపల్ ఎన్నికలు: నామినేషన్లు ఘట్టం పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 2 : మార్చి 18న జరిగే మున్సిపల్ ఎన్నికలు, రెండు నగరపాలక సంస్థల ఎన్నికలకు సర్వంసిద్ధం. నామినేషన్లు దాఖలుచేసే ఘట్టం సోమవారం సాయంత్రంలో ముగిసింది.

పోటీలో ప్రధానంగా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ తమతమ అభ్యర్థుల పేర్లను ప్రకటించడంలో కొంత ఆలస్యంఅయినా సకాలంలో ప్రకటించాయి

అభిరోజు కావటంతో అయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలవద్ద సోమవారం పెద్దఎత్తున కోలాహలం కనపడ్డింది

రాష్ట్రపాలకపక్షమైన తెలుగుదేశం, మార్క్సిస్టుపార్టీలు ఒప్పందంచేసుకోగా, కాంగ్రెస్ పార్టీ స్వతంత్రంగా పోటీ చేస్తోంది. ఎడమ కమ్యూనిస్టు పార్టీ, జనతా, లిప్లకర్ పార్టీలు ఒప్పందం చేసుకొని పోటీ చేస్తుండగా, భారతీయ జనతాపార్టీ స్వతంత్రంగా పోటీచేస్తోంది, కొందరు ఇండిపెండెంట్లకుకూడా అయా పక్షాలు మద్దతు ప్రకటించినట్లు తెలుస్తోంది.

మండలాలు, జిల్లాపరిషత్‌లకు మార్చి 14 తేదీల్లో ఎన్నికలు జరుగుతుండగా రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు, విజయవాడ, విశాఖపట్టణం నగర పాలక సంస్థలకు ఒకే రోజున మార్చి 18న ఎన్నికలు జరగనున్నాయి

మార్చి 3న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అరవలేట సాయంత్రం 3 గంటలవరకు ఉపసంహరణకు అవకాశం వుంది.

ఈ రోజు సాయంత్రం పోటీలోవుండే అభ్యర్థుల పూర్తి వివరాలు ప్రకటించబడతాయి

మున్సిపల్ చైర్మన్లు, మేయరు పదవులకు ఇవ్వనున్న ప్రత్యేక వర్గతిలో ఎన్నికలు జరుగుతున్నాయి.

కౌన్సిలర్లు లేదా కార్పొరేటర్ల స్థానాలకు, చైర్మన్ లేదా మేయరు పదవులకు 10వ తేదీ ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 4 గం.ల వరకు నిరాటంకంగా పోలింగ్ జరుగుతుంది

19 ఉదయం 8గం.కి లెక్కింపు జరుగుతుంది.

ఆ ఆ రాష్ట్రాలలో ఉన్న పొలిటికల్ ఎన్నికల అగ్రపుండగా మొత్తం 96మున్సిపాలిటీలలో 50 శాతం స్థానాలారిజర్వు చేయబడ్డాయి అదే విధంగా అయా వార్డులు, డివిజన్‌లలో కూడా రిజర్వేషన్ జరిగింది

మండలాలు, జిల్లా పరిషత్‌లు,మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు దాదాపుగా వారం వ్యవధిలో ఎన్నికలు జరుగనుండటం, ఎన్నికల తేదీలు సమీపిస్తూండటంలో అయా పక్షాలు తమ ప్రచారాన్ని ఉధృతం చేసాయి.

విజయవాడ మేయరు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా డా॥ బండ్యాల శంకర్ సోమవారం నామినేషన్ వేసారు.

కానసభ్యుడు శ్రీ పంగనీటి మోహనరంగారావు, నిటీకమిటీఅధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, పార్లమెంటు మాజీసభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్య ఆయన వెంట ఉన్నారు డా॥ శంకర్‌ను కాంగ్రెసు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఊరేగింపుగా నగరపాలక సంస్థ కార్యాలయానికి తీసుకొనివచ్చారు

తెలుగుదేశంలో ఒప్పందం చేసుకొన్న మార్క్సిస్టు పార్టీ అభ్యర్థిగా మాజీ మేయరు శ్రీ అయితా రాములు కూడా సోమవారం మేయరు పదవికి నామినేషన్ దాఖలు చేసారు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ లావు దాలగంగాధరరావు, హోమ్ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు, ప్లానింగు సిటీకౌన్సిల్ శ్రీ వడ్డీ వెంకటేశ్వరరావు, దాసరి సత్యనారాయణ, కొత్త సత్యనారాయణ శ్రీ దేవినేని రాజేశ్వర్ ప్రభృతులు నామినేషన్లు దాఖలు చేసారు

జనతా-సి.పి.ఐ. సీట్ల సర్దుబాటు

హైదరాబాద్, మార్చి 2 రాష్ట్ర పురపాలక ఎన్నికల్లో సి.పి.ఐ, జనతా పార్టీలో సీట్ల సర్దుబాటు చేసుకున్నదని, కొన్ని చోట్ల సి.పి.ఐ. అభ్యర్థులను, రెండుచోట్ల ఇండిపెండెంట్లను కూడా బలపరుస్తున్నదని రాష్ట్ర సి.పి.ఐ. ఒక ప్రకటనలో పేర్కొంటోంది

సి.పి.ఐలో ఎటువంటిసీట్లు సర్దుబాటు లేదని, ఆ పార్టీ మరి రాజకీయాలను సి.పి.ఐ. వ్యతిరేకిస్తున్నదని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

గాలి మిల్లులో విద్యుదుత్పత్తి

అహమ్మదాబాద్, మార్చి2: గుజరాత్‌లో సి కచ్ సముద్రతీరానగల మాండ్వి వద్ద 20 గాలి మిల్లులుగల క్షేత్రం వెలసింది. డెన్మార్క్‌వారి సాంకేతిక సహాయంతో వీటిని నెలకొల్పారు. ఈ గాలి మిల్లుల ద్వారా విద్యుదుత్పత్తి ఉత్పత్తి అవుతోంది.

ఈ క్షేత్రంలో18లక్షల యూనిట్ల విద్యుదుత్పత్తి ఉత్పత్తి చేయబడింది. ఆసియాలోనే మొదటి గాలి మిల్లుల క్షేత్రంగా దీనికి ఖ్యాతివచ్చింది.

ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుదుత్పత్తిని గుజరాత్ విద్యుత్పారదికి విక్రయించగా రు. 25లక్షలు మిగిలింది. ఈ విద్యుదుత్పత్తిని గ్రామాలకు, వ్యవసాయక్షేత్రాలకు సరఫరా చేస్తున్నారు.



మీరట్ వద్ద కాల్పులు: 5 గురి మృతి

మీరట్, మార్చి 2 : ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా షామ్లిలో నిన్నజరిగిన హింసాకాండ పోలీసు కాల్పుల సంఘటనలో అలుముగుడు మరణించగా, వంద మందికిపైగా గాయపడ్డారు షామ్లి ఇక్కడకు సమీపంలో వుంది

అయితే పోలీసు కాల్పులలోను ప్రదర్శకుల హింసాకాండలోను ముగ్గురు మరణించగా మరో 40 మంది గాయపడ్డారని లక్నోలో అధికారవర్గాలవారు తెలియచేశారు. మృతులలో పోలీసు సబ్ డాట కలరని గాయపడిన వారిలో ముగ్గురు పోలీసు సర్కిల్ ఆఫీసర్లు ఎనిమిదిమంది ఎస్ ఐలు. 20 మంది పోలీసులు వున్నారని అధికారులు వెల్లడించారు.

విద్యుచ్ఛక్తి సరఫరాను తరచుగా నిలిపివేస్తున్నందుకు నిరసనగా రైతులు ప్రదర్శనజరిపారు, ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు రంగంలోకి దిగినప్పుడు దౌర్జన్యం. హింసాకాండ చెలరేగింది. పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు కాల్పులు జరిపారు

మరణించిన వారిలో రాష్ట్ర సాయుధ పోలీసుదళం ప్లాటూన్ కమాండర్, నలుగురు ప్రదర్శకులు వున్నారు గాయపడిన వారిలో 25 మంది పోలీసులువున్నారు.

కోపోద్రిక్తులైన వేలాది రైతులు విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్‌కు దూరేగింపుగా బయలు దేరారు

విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందరాదని కోరడానికి వీరు బయలు దేరారు నదిప్రక్కల వంతెనను దాటి రాకుండా పోలీసులువెళ్ళిఅడకాయించారు పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు రైతులు అక్కడి కక్కడే మరణించారు.

ఈ సమాచారం తెలియగానే రాష్ట్ర హోం మంత్రి శ్రీ గోవింద్ దీక్షిత్ సీనియర్ పోలీసు, వారి అధికారులను వెంట బెట్టుకుని కాల్పులు జరిగిన ప్రదేశానికి వెళ్లాడు

తప్పించుకోలేకుండా పోలీసులుకాల్పులు ప్రారంభించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు, రైతు ప్రదర్శకులు రాళ్ళు రువ్వడం పోలీసు వాహనాలకు,విద్యుత్ సబ్ స్టేషన్‌కు నిప్పుపెట్టడం.

కాల్పులలో మరణించిన వారి మృతదేహాలను గల అర్ధరాత్రి దాటిన అధికారులకు అప్పగించడానికి ప్రదర్శకులు అనుమతించలేదు,

ముఖ్యమంత్రి శ్రీ వి పి సింగ్‌వచ్చి పరిస్థితి స్వయంగా చూడాలని రైతులు డిమాండ్ చేశారు

గాయపడిన వారిని మీరట్‌లోని వివిధ ఆసుపత్రులలో చేర్చారు, వీరిలో 35 మంది పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలిసింది.

80మంది ప్రదర్శకులను అదుపులోకి తీసుకున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ముజఫర్‌పూర్ జిల్లా అంతటా 144వ సెక్షన్‌కింద నిషేధాజ్ఞలు జారీ చేశారు.

ఎలాంటి హెచ్చరికలు చేయకుండా పోలీసులు కాల్పులు ప్రారంభించారని, దానితో ప్రదర్శకులలో తొక్కిసలాట జరిగిందని గాయపడి చికిత్స పొందుతున్న రైతులు చెప్పారు.

విశాఖ మేయర్ పదవికి నామినేషన్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం,మార్చి 2: విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయరు పదవికి ఇప్పటివరకు నామినేషన్లు దాఖలు చేసినవారి వేర్లు తెలుగుదేశంపార్టీ తరపున శ్రీ దుర్వాసుల వెంకటసుబ్బారావు కాంగ్రెసుపార్టీ తరపున శ్రీ ద్రోణం రాజు సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ తరపున శ్రీ పి వి, చలపతిరావు మరి కొంతమంది కూడా స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషనులు దాఖలు చేశారు.

అధికార ప్రకటన సాయంత్రం అందుతుంది.

డిప్యూటీమేయరు శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి నామినేషను దాఖలు చేయలేదు.

పాక్‌తో రహస్యచర్చలు జరగలేదు

న్యూఢిల్లీ, మార్చి 2 : సరిహద్దులలో సైనిక విన్యాసాల స్థాయిని తగ్గించే విషయమై పాక్ ప్రభుత్వంతో రహస్య మంతనాలేవీ జరగలేదని, అదేవిధంగా సైనిక విన్యాసాల స్థాయిని తగ్గిస్తామని కూడా పాక్‌కు ఎలాంటిహామీ ఇవ్వలేదని నేడు లోక్‌సభలో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ స్పష్టంచేశారు.

భారత సైన్యాల విన్యాసాలగురించి పాకిస్తాన్‌కు గల అభ్యంతరాలు రేగిలించే విషయంలోమాత్రం పాక్‌తో చర్చలు జరిపామని. రాష్ట్రపతిప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై పున ప్రారంభమైన చర్చలో జోక్యం చేసుకుని శ్రీ రాజీవ్ వివరించాడు.

చర్చలలో అధికారులెవ్వరూ పాల్గొనలేదని అరోపించడం పొరపాటని.ఉభయ దేశాల విదేశాంగ మంత్రిత్వశాఖల అధికారులు హాజరయ్యారని చెప్పాడు.

సైనికదళాల విన్యాసాలను తగ్గించే విషయమై శ్రీ రాజీవ్‌గాంధీ పాక్ ప్రధాని జునెజోల మధ్య రహస్య సంభాషణలు జరిగినట్లు కొన్నిపత్రికలలో వార్తలు వచ్చాయని శ్రీ అబ్దుల్‌దర్జా (మార్క్సిస్టు)అరోపించినప్పుడు ప్రధాని జోక్యం చేసుకుని పై విధంగా ఖండించారు.

రహస్య చర్చలపై ఒక ఇంగ్లీషు పత్రిక ప్రచురించిన వార్తను శ్రీ దత్తా సభలో ఉటంకించాడు ప్రభుత్వం ఇంత వరకు ఈ వార్తను ఖండించలేదనికూడా అయన అన్నాడు.

ఈ సమయంలో శ్రీ రాజీవ్ లేచి, "ఇలాంటి చెత్త పత్రికలు ప్రచురించే చెత్త వార్తలగురించి నేను పట్టించుకోను" అని అన్నాడు.

పత్రికలలో చదివే ప్రతి చెత్తవార్తను పట్టుకుని సమాధానం చెప్పకోవలసిన అవసరం ప్రభుత్వానికి లేదని ఆయన అన్నాడు.

హైదరాబాద్ సివార్లలో మరో దోపిడీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : నగర సివార్లలో నేటి తెల్లవారుజామున మరో దోపిడీ జరిగింది గుర్తుతెలియని దొంగలు ముగ్గురు వ్యక్తులను గాయపరచి చేతి కందినంత సొమ్మును దోచుకుని పారిపోయారు

వనస్థలిపురంలోని ఒక యింటిలో దొంగలు దౌర్జన్యంగా ప్రవేశించి కుటుంబ సభ్యులు ముగ్గురిని తీవ్రంగా గాయపరచి పారిపోయారని ప్రాథమిక సమాచారంవల్ల తెలిసింది. గాయపడిన వాడు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

వనస్థలిపురంనుంచి పారిపోయిన దుండగులు నాదర్గుల్ ప్రాంతంలోని పెట్రోల్‌బంక్‌ను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నప్పుడు అటువేపు పోలీసులు వచ్చారు. దాంతో దొంగలు పారిపోయారు సరూర్‌నగరపు ఎస్. పి. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్, మార్చి 2 : స్థానికసంస్థల ఎన్నికల ప్రచారానికై తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర ఈనెల 4 నుండి వివిధజిల్లాల్లో పర్యటిస్తారు.

సైన్యాల ఉపసంహరణపై ఒప్పందం

ఇస్లామాబాద్, మార్చి 2 రాజస్థాన్, సింధు, రాణ్ ఆఫ్ కచ్ రంగాలలో సైనికదళాల ఉపసంహరణపై ఒప్పందం భారత్ - పాకిస్తాన్‌లు నేడు సంతకాలు చేశాయి.

ఈనెల ప్రథమార్థంలో భారత సైనిక దళాలు జరిపే విన్యాసాలు ఆటంకం కాకుండా ఈ దళాల ఉపసంహరణ జరుగుతుంది,

భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి అల్‌ఫ్రెడ్‌గాన్ సాల్వన్, పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి అబ్దుల్ సత్తార్‌లు ఈ ఒప్పందం మీద సంతకాలు చేశారు

ఈ ఉపసంహరణల కార్యక్రమం పక్షంరోజులలో రెండు దశలలో జరుగుతుంది. గత నాలుగు రోజులుగా జరిగిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది మార్చి 16 తర్వాత పంజాబ్ సరిహద్దులోని సైన్యాలను ఉభయ దేశాలు ఉపసంహరించుకుంటాయి.

బార్మర్-థార్ రంగానికి దక్షిణంగా వున్న ప్రాంతంలో ఏకంరోజులోగా సేనల ఉపసంహరణ పూర్తి అవుతుంది.

సైనిక కార్యక్రమాలు వైరెక్టర్ జనరల్స్ సమన్వయం ద్వారా జరిగేటట్లు జరుగుతూ వుండాలని కూడా ఈ ఒప్పందంలోఅంగీకరించ బడింది.ఉభయదేశాల మధ్య అంతర్జాలీయ సరిహద్దులోని, ఇతర రంగాలనుంచి సైన్యాలను ఉపసంహరించే విషయమై చర్చలు జరిపేందుకు ఢిల్లీలో రావలసిందిగాభారతప్రభుత్వం పాక్ ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానించింది

వీలయినంత త్వరలో దీనికి కూడా నిర్ణయించబడుతుంది.

ప్రధాని హర్షం

రాజీవ్ చీనాబ్ రంగంలోని భారత్, పాక్‌రంగాల ఉపసంహరణ పూర్తికావడంపట్ల ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి హర్షం తెలిపారు ఈ మేరకు ప్రధాని లేఖను, భారత విదేశాంగశాఖ కార్యదర్శి గాన్ సాల్వన్, పాక్ ప్రధాని ముహమ్మద్‌ఖాన్ జూనేజోకు స్వయంగా అందజేశారు.

భారత్,పాక్ సరిహద్దులలో ఏర్పడిన ఉద్రిక్తతను తొలగించే ప్రయత్నంలో ఉభయ దేశాలమధ్య కార్యదర్శుల స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఈ కార్యక్రమంలో భాగంగానే గత నెలలో ఢిల్లీలోను, ఇప్పుడు ఇస్లామాబాద్‌లోను సమావేశాలు జరిగాయి,

న్యూజిలాండ్‌లో భూకంపం

వెల్లింగ్టన్,మార్చి 2 : న్యూజిలాండ్ ఉత్తరప్రాంతంలో సోమవారం నాడు సంభవించిన బలమైన భూకంపం తరితంగా భారీ విధ్వంసం జరిగినట్లు అధికారులు వెల్లడించారు



నిర్మాత వడ్డేరమేష్ నిర్వహణ వడ్డేకిశోర్
కృష్ణాగుంటూరు,నెల్లూరు విజయాపిక్చర్స్,విజయవాడ • నైజాం శ్రీలక్ష్మీనరసింహా ఎస్
నైజాగ్ శ్రీవెంకటేశం శ్రీచక్రపిలిమ్స్, పెద్దా శ్రీలక్ష్మీపిక్చర్స్,ఏలూరు

ఇక్కడ బాంబులు దొరుకుతాయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : "ఇక్కడ బాంబులు దొరుకుతాయి" అని కర్నూలు కడప జిల్లాలలోని అనేక గ్రామాల్లో ఒక కనవడని లోడ్డు వేలాడుతూ వుంటుంది ఇటీవల కాలంలో కర్నూలు, కడప జిల్లాల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న బాంబులు ఇవన మారణాయుధాల పైనం చూస్తే ఈ రెండు జిల్లాలు బాంబుల మారణాయుధాల తయారీకి పరిశ్రమలుగా వర్ధిల్లుతున్నాయనేవిషయం స్పష్టంగా తెలుస్తోంది

వ్యక్తిగత కక్షలు, మారణాయుధాలతో రాయలసీమలో అగ్రభాగాన నిలిచే ఈ రెండు జిల్లాలలో బాంబులు తయారీకి సమానమిష్పత్తిలో వాటి వినియోగంకూడా జరుగుతుంది. ఒకపోలీసు ఉన్నతాధికారి మాటల్లోనే ఈ విషయం గూర్చి చెప్పాలంటే పసిపిల్లని గాయపరిచే స్థాయి నుంచి చంపే స్థాయివరకు శక్తివంతమైన బాంబులు తయారవుతున్నాయని అంతేకాదు సర్వసాధారణంగా బాంబులో వుపయోగించే రసాయనాలే కాకుండా కొత్త రకం బాంబులు తయారు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు పోలీసువర్గాల కథనం,

డైనామైట్ రసాయనాలు వుపయోగించి అతిశక్తి వంతంగా తయారుచేసిన రెండు మూడు బాంబులు ఆచరిత్య పోలీసులకు దక్కడంతో బాంబులు తయారీలో ఈ రెండు జిల్లాలు ఎంతవుగోగితిలో వున్నాయో తేలిగ్గానే అర్థమైపోతుంది.

సాంప్రదాయక ఆయుధాలు,బాంబులు ఉపయోగంతో జరిగే నేరాల్లో ఈ రెండు జిల్లాలు రాష్ట్రంలో అగ్రస్థానాన నిలబడతాయి. ఆ తర్వాతే కరీంనగర్, వరంగల్ జిల్లాలు (అయితే ఇక్కడి ప్రవాదకార్యకలాపాలు అధికమవుతుంటే) తరతరాలుగా వస్తున్న కక్షలు, కార్పణ్యాలు కర్నూలు కడప జిల్లాలలో బాంబులు తుపాకులు దాటిన కక్షలుగానే దాగొని వుంటాయి. ప్రతి మనుషుడు తన రక్షణకోసం తన వెన్నుపుస్తున్న తుపాకుల దగ్గరనుంచి అక్రమంగా ఇంపోర్టెడ్ తుపాకులవరకు వుంచుకోవటం తప్పదు.

నాటు తుపాకు (కట్టంబాలు) లతో పాటు లండన్, అమెరికాల నుంచి దిగుమతి చేసుకున్న తుపాకులుకూడా ఇటీవల పోలీసులు జరిపిన దాడుల్లో దొరికాయట.దీనినిబట్టిచూస్తే ఈజిల్లాలు ఒక అక్రమ ఆయుధగారాలుగా తనలదగాయి. చిత్తూరుజిల్లాసైతం ఈ ఆయుధగారాల జాబితాలో చేరటానికి మరోరకాలమో పట్టబోదని పరిశీలకు అభిప్రాయం ఉన్నది.

ఇక్కడ ఇంతవిస్తృతంగా బాంబుల తయారీకి కారణం అందుకు కావలసిన రసాయనాలు స్వేచ్ఛగా మార్కెట్‌లో లభించటమే.వీటిమీద కఠినమైన అంక్షలు లేకపోవటంవల్ల వీటిదిగుమతి విపరీతంగా వుందోంది. బాంబులలో వుపయోగించే రసాయనాలన్నీ దాదాపు అగ్గిపెట్టెలప్యాక్టరీలోనివే వుపయోగిస్తాడు కనుక ఇవన్నీ దొరకటం సులభం. కడప జిల్లాలోని ఇమ్మలమడుగు, పొద్దుటూరు, అనంతపురం జిల్లాలోని కదిరిపర్తి ప్రాంతాలలో అగ్గిపెట్టెల పరిశ్రమలు విస్తృతంగా వున్నాయి. ఈ ప్రాంతాలనుంచే రసాయనాల సరఫరా జరుగుతోందని పోలీసులు అనుమానిస్తున్నారు. అంతే కాకుండా కర్ణాటకలోని రాయచూర్‌జిల్లాలోని ప్రాంతాల నుంచి కూడా రసాయనాల సరఫరా అవుతున్నాయని వారి అనుమానం.

"పిల్లు బాంబుల్నిలా తయారు చేస్తారుట"

బాంబుల తయారీకి సాధారణంగా పొటాషియంక్లోరైడ్, ఆర్సెనిక్‌సల్ఫైడ్ సల్ఫర్ మొదలైన రసాయనాలు వుపయోగిస్తాడు. ఈ రసాయనాల విస్తృతులమీద ఆధారపడే శక్తివంతమైన బాంబు తయారవుతుంది అందుబాటులో వున్న రసాయనాలను బట్టి పొటాషియంక్లోరైడ్‌కు సల్ఫర్‌ను లేదా ఆర్సెనిక్ సల్ఫైడ్‌ను కలపటమనేది జరుగుతుంది.సాధారణంగా పిడికెడు పరిమాణంలో వుండే ఈ బాంబులు అందులో కలిపిన మిశ్రమాన్ని బట్టి శక్తివంతంగా వుంటాయి. గ్రామాలలో ఒక తుటేర పరిశ్రమగా సాగే ఈ బాంబుల ఉత్పత్తి వల్ల బాంబుకు వున్న శక్తిని బట్టి అయిదు రూపాయల నుంచి 30 రూపాయల వరకు ఒక బాంబును అమ్ముతున్నారు

ఇంతవిస్తృతంగాసాగిస్తున్న బాంబుల తయారీని అరికట్టేందుకు చాలాకారణాలు జానికి హానిచేస్తాయన్న అనుమానం తమ కెవరిపై కలిగితే వారిని అరెస్టుచేస్తామనీ నడతవ్యక్తి ఏపార్టీకి చెందినవాడనే విషయాన్ని ఆలోచించే ప్రసక్తిలేదని ఒక ఉన్నత పోలీసు అధికారి "ఆంధ్ర పత్రిక ప్రతినిధి"తో చెప్పారు.

ఇంతవరకు ఎంతమందిని అరెస్టు చేశారని అడగ్గా సంఖ్యనుచెప్పటానికి ఆ అధికారి తిరస్కరించాడు. అయితే ఇప్పటివరకు సుమారు నూట పాతిక మందిని అరెస్టుచేసినట్లు అనధికారవర్గాల ద్వారా తెలిసింది.

ఇది ఇలా వుండగా ప్రత్యర్థివర్గాలపై హత్యా రాజకీయాలు సాగించటం ఇక్కడ సర్వసాధారణమైన విషయం. పగలున ఏదో ఒక కారణంచేత జిల్లాలో రోజూ ఒక హత్య జరుగుతూనే వుంటుంది. వీటిలో మెజార్టీ కక్షలవల్ల జరిగే హత్యలే.

కర్నూలు జిల్లాలోని కొన్ని గ్రామాలకు వందల సంవత్సరాల కక్షల చరిత్ర వున్నదని చందలగూడ జైలులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి కొండకుచెందినఒకఖైదీవ్యాఖ్యానించాడు. కొంత మంది హత్య చేయటమేవృత్తిగా ఎంచుకున్నవారుకూడా ఆ జిల్లాలో వున్నారని అతను తెలిపాడు.

రాజకీయాలు గ్రామకక్షలు బాగా పెనవేసుకుని పోయినందువల్ల హత్యలకు రాజకీయాల రక్షణ, రాజకీయాలకు హత్యలు రక్షణగా వున్నాయని ఆ ఖైదీ వాఖ్యానించటంలో ఎంతైనా నిజంవుందని పిస్తోంది,

ఒక వ్యక్తిని చంపడం దగ్గర నుంచి ఒకవర్గంలోని అయిదారుగురు వ్యక్తుల్ని ఒకే సారి చంపడం కూడా జరుగుతుంటాయి జిల్లాలలో, కనుకనే ప్రతి మరణానంతరం ఎవరు తగిన మంచి మార్పులం లేనిదే తిరగదు. అజాగ్రత్తగావుంటే ఏ క్షణంలోనైనా అతడు శత్రువుచేలో హతమయ్యే ప్రమాదం వుంది పట్టణ ప్రజలు, రైతులు, పోలీసు స్టేషన్ పరిధులు, కోర్టు ఆవరణలు ఇవేవీ ఇక్కడ హత్యలకు అడ్డురావటం లేదు.

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ
హెవీ వాటర్ ప్రాజెక్టు

ప్రకటన నెం. M-2/87

హెవీ వాటర్ ప్రాజెక్టు, మణుగూరు పోస్టు, ఖమ్మం జిల్లా తాలూకు ఇండస్ట్రియల్ ఎస్టాబ్లిష్‌మెంటునందు శీఘ్రగతి తెల్పిన తాత్కాలిక ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుచున్నవి.

I సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' (ఎలక్ట్రికల్)

కాలం సంఖ్య: 8 (ఎస్‌సి వారికి 2 & ఎస్‌టి వారికి 1 రేటాయింపు జరిగినాయి)

జీతపు స్కేలు: రు 1400-40-1600-50-2300-ఇబి-60-2600

వయోపరిమితి: 1-7-1987 నాటికి 35 ఏండ్లకుమించి వుండరాదు

అర్హతలు & అనుభవం: ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (బి ఎస్‌సి తరువాత 2 ఏండ్లు లేదా ఎస్ ఎస్‌సి తరువాత 3 ఏండ్లు) నందు డిప్లొమాలోపాటు ఒక రారీ కెమికల్/పెట్రోకెమికల్ ప్లాంటునందు ప్రెస్సు పార్టుల్సు, స్విచ్ బోర్డులు, డిజి సెట్లు, బ్యాటరీ బ్యాక్లు, మోటార్లు వగైరా నడుపుటలో మరియు నిర్వహించుటలో ఒక సంవత్సరపు అనుభవం గల్గివుండాలి. అభ్యర్థులు ప్రెస్సుపార్టుల్లు, మోటార్లు వగైరాలు ఇంటర్ ప్రింటింగ్ ప్రొడెక్షన్ స్కీమునందు అనుభవం గల్గివుండాలి

II సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' (ఇన్‌స్ట్రుమెంటేషన్)

కాలం సంఖ్య: 17 (ఎస్‌సి వారికి 3 & ఎస్‌టి వారికి 1 రేటాయింపు జరిగినాయి)

జీతపు స్కేలు: రు 1400-40-1600-50-2300-ఇబి-60-2600.

వయోపరిమితి: 1-7-1987 నాటికి 35 ఏండ్లుమించి వుండరాదు

అర్హతలు & అనుభవం: లెక్కలు, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ/లెక్కలు, ఫిజిక్స్ మరియు ఎంట్రాన్సిక్స్‌లో బి.ఎస్‌సి మరియు కనీసం 6 ఏండ్ల అనుభవం లేదా ఎంట్రాన్సిక్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్ (బి.ఎస్‌సి తరువాత 2 ఏండ్లు లేదా ఎస్ ఎస్‌సి తరువాత 3 ఏండ్లు) నందు డిప్లొమాలోపాటు ఒక రారీ కెమికల్/పెట్రోకెమికల్ ప్లాంటునందు ఎంట్రాన్సిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ రిగిలేటు మరియు నిర్వహించుటలో లేదా పనిచేయుటలో/ఆపిస్టెంటు ఫోర్‌మెన్‌గా ఒక సంవత్సరపు అనుభవం గల్గివుండాలి పైన తెల్పిన అర్హతలోపాటు 2 ఏండ్ల అనుభవం గల్గివున్నవారు సైంటిఫిక్ అసిస్టెంట్ 'ఎ'నకు రు. 1400-40-1800-ఇబి-50-2300. జీతపు స్కేలులో పరిశీలింపబడెదరు

III సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' [మెకానికల్]

కాలం సంఖ్య: 7 (ఎస్‌సి/ఎస్‌టి లకు ఒక్కొక్కటి చొప్పున రిజర్వు చేయబడినాయి.)

జీతపు స్కేలు: రు 1400-40-1600-50-2300-ఇబి-60-2600.

వయోపరిమితి: 1-7-1987 నాటికి 35 ఏండ్లకుమించి వుండరాదు

అర్హతలు & అనుభవం: మెకానికల్ ఇంజనీరింగ్‌నందు డిప్లొమా (బి.ఎస్‌సి తరువాత 2 ఏండ్లు లేదా ఎస్ ఎస్‌సి తరువాత 3 ఏండ్లు)లోపాటు ఒక రారీ కెమికల్/పెట్రోకెమికల్ ప్లాంటునందు ప్రెస్సు, పంప్స్, కంప్రెసర్స్, హీట్ ఎక్స్‌చేంజర్లు, వాల్వులు, రిసిప్రకేటింగ్ యూనిట్ల వంటి పరికరముల నిర్వహణలో లేదా రారీ వర్క్‌షాపునందు ప్యాక్రిసెస్ & మెషిన్‌షాప్ నూపర్‌వైజర్‌నందుగాని లేదా అల్ట్రాసోనిక్, రేడియోగ్రఫీ వగైరావంటి నాన్‌డెస్ట్రక్టివ్‌టెస్టింగ్‌నందు ఒక సంవత్సరం అనుభవం గల్గివుండాలి

IV సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' [లేబొరేటరీ]

కాలం సంఖ్య: 23 (ఎస్‌సి లకు 4 & ఎస్‌టి లకు 2 రేటాయింపు జరిగినాయి)

జీతపు స్కేలు: రు. 1400-40-1600-50-2300-ఇబి-60-2600

వయోపరిమితి: 1-7-1987 నాటికి 35 ఏండ్లకంటె మించి వుండరాదు.

అర్హతలు & అనుభవం: లెక్కలు, ఫిజిక్స్ & కెమిస్ట్రీ (మెయిన్)లో బి ఎస్‌సి, కెమికల్/పెట్రోకెమికల్ప్లాంట్/రిఫర్స్ లేబొరేటరీలో హాన్ స్పెక్ట్రోఫొటోమెట్రీ, గ్యాస్ క్రోమాటోగ్రఫీ, ఇన్‌ఫ్రారెడ్ & యువి విజిబుల్ స్పెక్ట్రోఫొటో మెట్రీ, వాటర్ / గ్యాస్ / కోల్ అనాలిసిస్, పల్ప్ కాంపౌండ్సు వగైరా కెమికల్ అనాలిసిస్ రంగంలో 6 ఏండ్ల అనుభవం గల్గివుండాలి పైన అర్హతలోపాటు 2 ఏండ్ల అనుభవం గల్గివున్నవారు సైంటిఫిక్ అసిస్టెంట్ 'ఎ' ఉద్యోగానికి రు 1400-40-1800-ఇబి-50-2300 జీతపు స్కేలులో పరిశీలింపబడెదరు

V సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' [ట్రయినింగ్]

కాలం సంఖ్య: 5 (ఎస్‌సి/ఎస్‌టి వారికి ఒక్కొక్కటి చొప్పున రిజర్వు చేయబడినాయి)

జీతపు స్కేలు: రు. 1400-40-1600-50-2300-ఇబి-60-2600

వయోపరిమితి: 1-7-1987 నాటికి 35 ఏండ్లకంటె మించి వుండరాదు.

అర్హతలు & అనుభవం: లెక్కలు, ఫిజిక్స్ & కెమిస్ట్రీలో బి ఎస్‌సి మరియు కనీసం 6 ఏండ్ల అనుభవం. ఇందులో ఏదేని రారీ కెమికల్ ప్లాంటులోని అపరేషన్ / మెయింటెనెన్స్ సెక్షన్‌లో కనీసం 2 ఏండ్ల అనుభవం గల్గివుండాలి మరియు శీఘ్రగతి తెల్పిన ఏదేని ఇంజనీరింగ్ రంగంలో అనగా ప్రొసెస్ / మెకానికల్ / ఎంట్రికల్/ ఎంట్రాన్సిక్స్ / ఇన్‌స్ట్రుమెంటేషన్‌నందు గల ఒక రారీ పరిశ్రమలో టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్‌గా కనీసం 2 ఏండ్ల అనుభవం గల్గివుండాలి ఎన్నికైన అభ్యర్థులు అపరేషన్స్ & మెయింటెనెన్స్ వగైరాలో ప్లాంటు నిర్వహించికి శిక్షణ ఇచ్చుటలో సహకరించవలసి వుంటుంది ఇందులో అవసరమైన అనుభవమున్న వ్యక్తులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

VI సైంటిఫిక్ అసిస్టెంటు 'ఎ' [లైబ్రరీ]

కాలం సంఖ్య: 1 (ఒకటి)

జీతపు స్కేలు: రు 1400-40-1800-ఇబి-50-2300.

వయోపరిమితి. 1-7-87 నాటికి 35 ఏండ్లకంటె మించివుండరాదు

అర్హతలు & అనుభవం: డిప్లొమాలోపాటు బి.ఎస్‌సి లేదా లైబ్రరీ సైన్సు నందు డిగ్రీ మరియు ఏదేని లైబ్రరీ లేదా సమాచార కేంద్రంలో లైబ్రరీ అసిస్టెంట్‌గా 2 ఏండ్ల అనుభవం గల్గివుండాలి టెక్నికల్ డాక్యుమెంట్ల ఎంపిక చేయుట, రికార్డుకీపింగ్ మరియు సమాచారాన్ని వ్యాపింపజేయుటలో తగినంత అనుభవం గల్గివుండాలి ఉపయుక్తమైన అనుభవం గల్గివున్నవారు మాత్రమే దరఖాస్తుచేయాలి.

VII సైంటిఫిక్ అసిస్టెంటు 'ఎ' [హార్టికల్చర్]

కాలం సంఖ్య. 1 (ఒకటి)

జీతపు స్కేలు. రు 1400-40-1800-ఇబి-50-2300

వయోపరిమితి: 1-7-87 నాటికి 35 ఏండ్ల కంటె మించివుండరాదు

అర్హతలు & అనుభవం. అగ్రికల్చర్/హార్టికల్చర్ నందు గ్రాడ్యుయేట్‌యైవుండి గార్డెనింగ్ పనిలో సందింపబడివున్నటి పైన్సు కాలాన ఏదేని గ్రాంథ్‌లో అనుభవం గల్గివుండాలి లేదా అండర్ - గ్రాడ్యుయేటుయైవుండి పెద్దగా విస్తరించివున్న అందమైనలోటం నిర్వహణలో 5 ఏండ్ల అనుభవం గల్గివుండాలి.

గ్రేడులు కారణాలవల్ల చెబితి అభ్యర్థులు ప్లాంటు నందు పనిచేయడానికి తగినవారు కాడు. అభ్యర్థులు యీ క్రింది కారీక ప్రమాణాలకర్గి వుండాలి.

ఎత్తు: 160 సెం.మీ. బరువు: 45.5 కేజీలు

దృష్టి: 6/6 కలర్‌విజన్: నార్మల్

కళ్లం విషయమందాను, పైన చెప్పిన కారీక ప్రమాణాలు లేని అభ్యర్థులు దరఖాస్తు చేయనవసరం లేదు. ఎంపికైన అభ్యర్థుల నియామకం తగిన అధికారిచే వారి చెవులు పరిశీలించి, మరియు వారు పేస్మేకర్ (gears) సరిందడానికి తగిన వారని, లేని, పైద్యపరంగా తగిన వారని తేలినమీదటనే జరుగును.

ఉద్యోగమివ్వబడిన అభ్యర్థులకు జీతం కాకుండా మణుగూరు వద్ద వున్న బస్తీలవంటి హోటల్ గం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు యివ్వబడు అలవెన్సులు పొందుటకు అర్హులు.

తగిన మాజీ సైనికులు లభించిన పక్షంలో వారికి వత్తించే విధంగా వారికి రిజర్వు చేయబడి, వారిని రిజర్వు చేసిన విధంగా పరిగణించి వారిచే భర్తీ చేయబడును. విభాగ నిర్వహణలో హతులైన సైనికోద్యోగులపై ఆధారపడిన వారికి ప్రాధాన్యత యివ్వబడును.

భూమిని కోల్పోయినవారు కలెక్టర్, ఖమ్మం లేదా సబ్-కలెక్టర్, కొత్తగూడెం వారిచే యివ్వబడిన సర్టిఫికేటు పక్షాన జతపర్చవలెను.

తర్వాత అవసరంపై ఆధారంగా ఉద్యోగం సంఖ్యను పెంచడానికి లేదా తగ్గించడానికి డిస్పోజింగ్ అధికారం కల్గి వుంది. అర్హతలు లేదా అనుభవం వున్నంత మాత్రమే హామీలుగా యింటర్వ్యూకు పిలవాలన్న నిబంధన ఏదీ లేదు. ఇంటర్వ్యూకు పిలవబడే అభ్యర్థుల సంఖ్యను కుదించడానికి షార్ట్‌లిస్టు పెట్టు శాఖ నిర్ణయించడానికి డిస్పోజింగ్ అధికారం కల్గివుంది.

సాదా కాగితం మీద యీ క్రింది విషయాలు తెల్పుచేసిన దరఖాస్తులు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, హెవీ వాటర్ ప్రాజెక్టు, మణుగూరు పోస్టు, ఖమ్మం జిల్లా ఏ.పి. 507117 వారికి 31-3-87 నాడు లేదా అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

1) Advertisement No. and post for which applied 2) Full name (in block letters beginning with surname) 3) Father's Name 4) Date of birth 5) Nationality 6) Marital Status 7) Permanent Address 8) Address for correspondence 9) Whether belongs to SC/ST (if so, name of the Caste/Tribe) 10) Academic qualifications including technical showing the details of examination passed, year of passing, name of University/Board, subjects studied and percentage of marks obtained 11) Details of appointment held with salaries drawn from time to time (indicating the name of employer, exact period of service, nature of duties and reasons for leaving) 12) If a pensioner; the particulars regarding pension, gratuity etc., 13) Name and Address of two referees. (not relatives) 14) Particulars viz. name, designation, unit etc. of relatives, if any employed in DAE or its constituents Units 15) Number and Value of Postal Order attached 16) Physical standard Height Weight 17) List of document attached 18) Land looser details, if anv 19) Anyother information that the candidate may desire to give in support of his application and 20) Signature of the applicant with date.

దరఖాస్తులోపాటు (1) హడ్సుల్ షీటు కాపీలు (ఒరిజినల్స్‌వాడు) మరియు (i) విద్యార్హతలు (ii) పుట్టిన తేదీ (iii) అనుభవం (iv) ఎస్‌సి/ఎస్‌టి వారు చెందినవారా (ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుంది) (v) డిపెన్స్ డిస్చార్జి సర్టిఫికేట్లు (మాజీ సైనికోద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది) కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ అధికారులచే అటెస్టు చేయబడి. (2) కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ గజిటెడ్ అధికారుల నుండి పొందు ప్రమాణ సర్టిఫికేట్లు (ఒరిజినల్స్) (3) ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫు తగిన విధంగా అటెస్టు చేయించి దరఖాస్తు యొక్క ఎడమచేతి వైపు పై మూలలో అతికించవలెను. (4) అప్లికెంట్సు అప్లయిడ్ హెవీ వాటర్ ప్రాజెక్టు వారి పేరు మీద రిమిటెన్స్ డ్రా. 2/-లకు క్రాసు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు (రిజిస్టరు చేయబడ్డవి) ఎస్.సి/ఎస్ టి. అభ్యర్థులు, అర్హతగల డిపెన్స్ సర్వీసు ఉద్యోగులు మరియు విభిన్న నిర్వహణలో హతులైన సైనికోద్యోగులపై ఆధారపడినవారు తమ దరఖాస్తులకు పోస్టల్ ఆర్డర్లు జతపర్చనవసరం లేదు. ప్రభుత్వోద్యోగులలోని లేదా యితర ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సరియైన మార్గంలో పంపవలెను.

అసంపూర్తి దరఖాస్తులు, తప్పుగావున్న పోస్టల్ ఆర్డర్లు గల దరఖాస్తులు వెంటనే తిరస్కరింపబడును. ఇటువంటి దరఖాస్తుల నిర్వహణలో సంప్రదింపులు జరపబడవు. నిర్ణీత గడువు లేదా దాటి అందుకో బడిన దరఖాస్తులు అంగీకరింపబడవు.

davp 86/548

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ శ్రీ ఇ. అయ్యపు రెడ్డి నిర్వహణలో జవాబుదారీ అనే అంశంపై గత శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రికి నివేదిక సమర్పిస్తున్న దృశ్యం

నర్సాపురంలో 160 నామినేషన్లు

నరసాపురం, మార్చి 2 : నరసాపురం మున్సిపల్ కౌన్సిల్‌కు నామినేషన్లు దాఖలు చేయటానికి ఆదివారం రోజయిన నేటికి మొత్తం 160 మంది అభ్యర్థులు కౌన్సిలర్ పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు.

చైర్మన్ అభ్యర్థులుగా తెలుగుదేశం పార్టీ తరపున జక్కం అమ్మాజి, అడ్డగళ్ళ శ్రీరంగనాయకదుర్గ, కాంగ్రెసు-ఐ అభ్యర్థులుగా కోరాట పద్మకుమారి, కామన పద్మజ కూతూరి అనంతలక్ష్మి సత్యసుభద్రాదేవి నామినేషన్లు దాఖలు చేశారు. (క)

పాలకొల్లు, మార్చి 2 : పాలకొల్లు మున్సిపల్ చైర్మనుస్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ అదపా వీర వెంకట సత్యనారాయణ, తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా దాసి జి. సూర్యారావు ఎమ్. సి.పి.ఐ అభ్యర్థిగా శ్రీ సంకు వీరన్నతోసహా మొత్తం 15 మంది చైర్మన్ పదవికి నామినేషన్లు వేశారు.

నెల్లూరు జిల్లాలో మల్బరీ వ్యవసాయాభివృద్ధికి కృషి

వెంకటగిరి, మార్చి 2 : నెల్లూరు జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా 230 ఎకరాల్లో మల్బరీ చెట్లను పెంచనున్నారు. ప్రాథమిక పల్లి గ్రామంలో మల్బరీ రోటల్సి. నెల్లూరులో పట్టుదారం విభాగాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఉదయగిరి, ప్రాంతాలలోను, నిండమూరు, కోట, నాయుడుపేట, బుచ్చిరెడ్డి కనిగిరి, అత్మకూరు, సంగం, పొదలకూరు, వెంకటగిరి, పొదలెం మున్నగు మండలాలలో పట్టుపరిశ్రమ కొనసాగించుటకు మంచి అవకాశాలు వున్నవని భావించి రాష్ట్రప్రభుత్వం మల్బరి చెట్ల పెంపకానికి ప్రత్యేకపథకాలు తీసుకొనుచున్నది.

వర్షాభావం గల జిల్లా పీడిత ప్రాంతమైన నెల్లూరు జిల్లాలో మల్బరీ వ్యవసాయం లాభసాటి యైనదని రుజువైంది. పట్టు పరిశ్రమకు చెందిన మల్బరి వ్యవసాయం కుటుంబ పథ్యులందరికి ఏకరీతిగా ఉపాధి కల్పిస్తుంది. ముఖ్యంగా సన్నకారు చిన్నకారు రైతాంగానికి అదాయ ఉపాధి వరప్రసాదిని కూడా. (బి)

ఒంగోలులో 299 నామినేషన్లు

ఒంగోలు, మార్చి 2 : రానున్న పురపాలక సంఘ ఎన్నికలసందర్భంగా స్థానిక పురపాలక సంఘంలో గల 32 వార్డులకుగాను 299 మంది నామినేషన్లు ఎన్నికల అధికారి శ్రీ వై.సి మస్తాన్ ఎదుట సోమవారంనాడు దాఖలు చేశారు.

వారిలోపాటు చైర్మన్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీపసుపులేటి మాలకొండయ్య నాయుడు శ్రీ వై. వి. యాదవ్ శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి నీడుకట్లు మాల్యాద్రినాయుడు నీడుకట్లు తిరుపాలు, తెలుగుదేశం పార్టీ తరపున శ్రీయుదులు టి. సాంబశివరావు, చీనుకుర్తి సాంబమూర్తి; సి. పి. ఐ, తరపున శ్రీ గంగిరెడ్డి కోటయ్య, సి.పి.ఎం. తరపున బత్తెన నరసింహారావు పి, సుప్పన్న ఇండిపెండెంటు అభ్యర్థులుగా దాసరి కృష్ణ (మాజీ కౌన్సిలర్) ఎం, రామచారావు పి, హరిబాబు జడా కోటేశ్వరరావు (మాజీ కౌన్సిలర్) ఎడ్డు రాజరత్నం మరికొందరు మొత్తం 19 మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

ఖమ్మం కాంగ్రెస్ పటిష్టం కావాలి

కొత్తగూడెం, మార్చి 2. ఇక్కడ పోస్టాఫీసు సెంటర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సభలో కాలరీ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు శ్రీ జి. దయానంద్ మాట్లాడుతూ, నిస్వార్థంగా కార్యకర్తలు పార్టీ కొరకు పాటుపడి, పది మందినిఆకర్షించినవాడే పార్టీ పెరుగుతుందని, కాని ఆ విధంగా కార్యకర్తలు పార్టీలో పని చేయడం లేదని, దీని కారణంగా పార్టీ సన్నగిల్లుతోందని అన్నాడు.

ఇప్పుడు మనకు విషమ పరీక్షవచ్చింది. ప్రజా మండలం సీటుకై పోరు చేస్తున్న శ్రీ దొర్నాల పాపారావును, జిల్లాప్రజా పరిషత్ సీటుకైపోటీ చేస్తున్న శ్రీ జలగం ప్రసాదరావును గెలిపించినవాడే మన పార్టీ మరల అభివృద్ధిచెందుతుంది. కనుక ప్రతిఒక్కడు స్వార్థం మాని పార్టీ విజయానికి కృషిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశాడు

జిల్లా బి ఎస్ టి యు ని కార్యదర్శి జక్కంసీతయ్య ప్రసంగిస్తూ, శ్రీ దొర్నాల పాపారావు, శ్రీ జలగం ప్రసాదరావులు గెలుపుకై మనమందరం కృషిచేయాలని, చేపాలువేస్తూ, మోసపుమాటలతో ఆకట్టుకుంటున్న తెలుగుదేశంను దిక్కుగాకుండించి, కాంగ్రెస్ విజయానికి మరల ఎగిరేవిధంగా శ్రమించాలని అన్నాడు.

ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్‌పార్టీ సన్నగిల్లుతోందని, పార్టీనాయకులే కార్యకర్తలను నొంతపనులకు వాడుకొంటూ, వారిని తప్పుదారిపట్టిస్తు సమూల దృష్టిలో కాంగ్రెస్ కార్యకర్తలు అంటే నీచమైన భావనకు వచ్చేవిధంగా చేస్తున్నారని అందుకని నిజాయితీగల కార్యకర్త పార్టీలో మనస్ఫూర్తిగా పనిచేయలేక పోతున్నారని ఈవిషయంలో అధిష్టాన వర్గంవారు చర్యతీసుకొని మరల ఖమ్మం జిల్లాలోకాంగ్రెస్‌పార్టీబలపడేట్లుచేయాలని పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బండి నర్సయ్య ప్రసంగించాడు

కొత్తగూడెం కూలీలైన్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, పెనగడప,రాంపురం, గరిమెళ్ళపాడు, సెవెన్ ఇంక్లైన్, నైన్ ఇంక్లైన్ మొదలగు ప్రాంతాలను, శ్రీ దొర్నాల పాపారావులో, శ్రీ వేములపల్లి లక్ష్మీనారాయణ, శ్రీ జి. దయానంద్, శ్రీ రాములు, శ్రీమాన్య,సోత్యహాంగ్య, శ్రీ బి మైసయ్య,మహిళామండలిసభ్యురాలు లక్ష్మి, వీరలక్ష్మి మొదలగు వారు పాదయాత్రలో పాల్గొని ప్రచారం చేశారు. (క)

మాదే ప్రజలపార్టీ: తుమ్మల

తిరువూరు, మార్చి 2 : ప్రజలు అభిమానించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గత 36 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలు గెలిపించిన ఈ పార్టీ ప్రజల పార్టీ అని రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు

ఆదివారం రాత్రి తిరువూరు పట్టణంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో శ్రీ తుమ్మల మాట్లాడుతూ ప్రజలు గెలిపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల అవసరాలను తీరుస్తుందని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది సంవత్సరాలలో విద్య, వైద్య రంగాలలోనే కాక ఇతర రంగాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సాధించామని ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అభివృద్ధి జరగాలంటే సరైన అభ్యర్థిని ఎన్నుకోవలసిన అవసరం మనందరిపైనా వున్నదని ఆయన అన్నారు.

ప్రజా సమస్యలను సరిగా అర్థం చేసుకోలేని కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజలలోకి వచ్చే స్థితిలో లేదని ఆయన అన్నారు. ప్రజల అభివృద్ధి త్వరితగతంగా అందించాలనే ఉద్దేశ్యంతో మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ తుమ్మల వివరించాడు. జిల్లా సి. పి. ఎం. పార్టీ నాయకులు శ్రీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఒరగబెట్టిందేమీ లేదని నేడు మన దేశం ఇతర దేశాలకు దాదాపు 100 కోట్ల రూపాయలు అప్పు వున్నదని అయన అన్నారు.

సి. పి. ఐ. పార్టీని, కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్న ధ్యేయంతో తెలుగుదేశం పార్టీకి మద్దతు పెట్టుకోవడం జరిగిందని ఆయన వివరించాడు.

అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన శ్రీ చేకూరి కాశయ్య మాట్లాడుతూ శ్రీ రామారావు సాధించిన అభివృద్ధి పథకాల వలన ముఖ్యమంత్రి శ్రీ రామారావు పట్ల ప్రజలలో అపార విశ్వాసం వున్నదని ఆయన అన్నారు.

రాజకీయాన్ని వ్యాపారంగా మార్చటానికి రాజకీయాలలో ప్రవేశించలేదని విస్వార్థ సేవ చేయాలన్న ధ్యేయంతో మాత్రమే రాజకీయాలలోకి ప్రవేశించడం జరిగిందని ఆయనఅన్నాడు. కొందరు రాజకీయ నాయకులు కుట్రచేసి పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని చేసేవుద్దేశం లేదని శ్రీ కాశయ్య వివరించాడు

శ్రీ వెంగళరావు అధికారంలో వుంటే కాంగ్రెస్‌పార్టీ గెలవాలని, అధికారంలో లేకపోతే ఆపార్టీ ఓడిపోవాలనిచూస్తున్నదని శ్రీ కాశయ్య వ్యాఖ్యానించాడు.

తెలుగుదేశం ఎన్నిక బహిరంగసభ జరిగినప్పటికి మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, శ్రీ చేకూరి కాశయ్యలు ప్రసంగించినప్పటికి తిరువూరం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిఅయిన శ్రీ వి. సత్యం పేరును కూడా ఉదహరించకపోవడయేకాక కనీసం అభ్యర్థిని కూడా ప్రజానీకానికి పరిచయం చేయకపోవటం పలువురికి ఆశ్చర్యం కలిగించింది. మంత్రి శ్రీ నాగేశ్వరరావు, శ్రీ కాశయ్య సభనుండి బయటకు వస్తుండటంతో స్థానిక నాయకులయిన మార్కెట్ యార్డు ఛైయిర్మన్ శ్రీ కోనేరు శ్రీనివాసరావు కల్పించుకొని అభ్యర్థిని ప్రజలకు పరిచయం చేశాడు. (క)

పంజాబులో 14 మంది హత్య

చండీఘర్, మార్చి 2 : పంజాబులో గత 24 గంటల్లో ఒక సి ఆర్ పి ఎఫ్ అధికారి, ఇద్దరు ఉగ్రవాదులు, ఒక పాకిస్తానీ పర్యటన ప్రవేశదారు, ఒక నిరంకారీ నాయకుడు, ఆయన కుటుంబీకుల్లో ఇద్దరు మొత్తం 14 మంది మరణించినట్లు తెలియవచ్చింది. భద్రతాదళాలు 14 మంది అనుమానితులైన ఉగ్రవాదులను అరెస్టు చేశాయి.

అఖిలపక్ష మహాసభ జరుగుతున్న సమయంలో తిరిగి ఉగ్రవాద కార్యకలాపాలు ఉధృతం అయినాయి.

అమృతసర్ నుండి అందిన వార్త ప్రకారం సి ఆర్ పి ఎఫ్ పోస్టుపై గత రాత్రి జరిగిన దాడిలో సి ఆర్ పి ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జె ఎన్ సింగ్ మరణించినట్లు తెలియవచ్చింది.

జలంధర్‌జిల్లా నాథేలాల్ గ్రామంలో ఒక నిరంకారీ నాయకుడు, ఆయనతండ్రి సహా నల్గురు హత్య చేయబడ్డారు, మరి నల్గురు గాయపడ్డారు.

అమృతసర్‌లోని మోహన్‌నగర్ వద్ద తడుణ వయస్కులయిన ఇద్దరు పోలీసులు టి. వి. చూస్తుండగా చంపివేయబడ్డారు.

బటాలా వద్ద గుర్తుతెలియని ఉగ్రవాదులిద్దరు భద్రతా దళాలపై కాల్పులు జరిపి వేయబడ్డారు. వీరివద్ద ఒక స్టెన్ గన్, పరికొంత మందుగుండు దొరికింది.

పాటియాలాలో గత రాత్రి ఒకవ్యక్తి కత్తిపోటుతో హత్య చేయబడ్డాడు.

బర్నాలాకు అఖిలపక్ష సభ మద్దతు

చండీఘర్, మార్చి 2: ఆదివారం ఇచట జరిగిన అఖిలపక్ష సభ ఉగ్రవాదులపై పోరాటంలో బర్నాలాప్రభుత్వానికి పూర్తి మద్దతు ప్రకటించింది.

3 గంటలు జరిగిన ఈ సమ్మేళనంలో సుమారు 800 మంది వివిధ రాజకీయ పక్షాల ప్రముఖులు, ఇతర రంగాల ప్రముఖులు హాజరయినారు. జాతీయ సమైక్యత నివాదాలతో సభ ప్రాంగణం మారుమ్రోగి పోయింది.

వక్తలందరూ బర్నాలా ప్రభుత్వానికి మద్దతు పలికారు.

ఉగ్రవాదులపై పోరాటాన్ని సాగిస్తానని, జాతీయ సమగ్రత, సమైక్యతలకు ప్రాణం ఒడ్డి అయినా కృషి చేస్తామని శ్రీ బర్నాలా సభికులకు హామీనిచ్చారు. సభలో కాంగ్రెసు(ఐ), బి జె పి, సి పి ఐ సి పి ఐ (ఎం) జనతాపార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్ అన్నాడి ఎం కె, డి ఎం కె, తెలుగుదేశం, ఎఐఎస్ఎఫ్, ఆర్ ఎస్ పి, పార్వర్డ్ బ్లాకు పిఆర్ పి ఏ లకు చెందిన నాయకులు ఉపన్యసించారు.

అఖిలపక్ష ఉద్యమంలో భాగంగా జరిగిన ఈ సభ అనంతరం మార్చి 8న లూధియానాలోను, మరి ఇతర ప్రదేశాలలోను సభలు జరుగుతాయి. సభానంతరం నాయకులు పంజాబ్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. రేను సందర్శించారు.

ఎన్నికల సంస్కరణలు అవసరం

(ఆంధ్రపత్రికతో ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : దేశంలో ఎన్నిక సంస్కరణలు చేపట్టడం అవసరమని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ శివ శంకర్ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఎన్నికలవ్యవస్థ మారాలని, ప్రస్తుతపద్ధతి మూలంగా అస్తవ్యస్తమైనదని. త్యాగాలు చేసిన వాటిపోటీకి సిద్ధపడితే గెలిచే పరిస్థితిలేదని అభిప్రాయపడు. క్రైస్తవ్‌కళ్లలో జరిగిన మద్రాసు మోహిసుద్దీన్ 79వ జయంతి సభలో మాట్లాడుతూ ఆయన చెప్పాడు.

వ్యక్తిగత మంచి చెడ్డలను పార్టి సిద్ధాంతాలను చూసి ఓట్లు వేసే పరిస్థితి లేదని అభ్యర్థులను ఇంకా కులం ప్రాతిపదికపై ఎంపిక చేయవలసిన దురవస్థ వుందని అన్నాడు. అందువల్ల వ్యవస్థ బలహీనం కాకుండా ఏదో ఒక మార్గం కనిపెట్టాలని, అందువల్ల మంత్రిగారాక వ్యక్తిగతంగా ఎన్నికల సంస్కరణలు అవసరమని తాము భావిస్తున్నామని చెప్పాడు.

దేశానికంతా ఒక అనుసంధాన భాష అవసరమని అది లేకపోవడంవల్ల గత 40 సంవత్సరాలుగా భాష, మతం పేరుతో దేశంలో కొట్టుకుంటున్నామని ఆయన అన్నాడు. మన దేశ భాష మన భాష అని చెప్పకొనే పరిస్థితి లేదని పరాయిభాష మన జీవితంలో ఒక భాగమైపోయిందని అయన విచారం వ్యక్తం చేశాడు.

నెహ్రూ, అడాలు ప్రాతిపదిక పైన ప్రజలను ఏకం చేయాలనుకొని చేయలేక పోయారని అంటూ మరెవరికైనా ఇది సాధ్యమవుతుందని తాము అనుకోవడం లేదని అన్నాడు.

భాషా, మత ద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు మంచివి కావని గూడా ఆయన చెప్పాడు. ఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ శ్రీ సతీష్‌చంద్ర, న్యాయవాది శ్రీ మహాహర్ రాజనేక్‌సేనా కూడా మాట్లాడారు.

"87-88 కేంద్ర బడ్జెటును శుక్రవారంనాడు తుదిమెరుగులు దిద్దుతున్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ

బాలకృష్ణ ప్రచారం

(ఆంధ్రపత్రిక ప

కావలెను

అనుభవంగల సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డులు అంత నగరాలు, కొత్తూరు, వరంగల్ ప్రాంతములందు కావలెను. కేం - సెక్యూరిటీ సూపర్ వైజర్లు రూ. 700-1000. సెక్యూరిటీ గార్డులు రూ 300-500(ప్రాంతంపై ఆధారపడి) అనుభవమైనవారే ఒకరికి పుచివనవని స్వయంగావచ్చి కలవండి ఫెడరల్ సెక్యూరిటీ ఫోర్స్ అల్ కరీం ట్రేడ్ సెంటర్, రాజీగంజ్, సికింద్రాబాద్

వేలం ప్రకటన

దక్షిణ రైల్వే - పనికిరాని రెయిల్స్, స్లీపర్లు, రోలింగ్ స్టాక్, ఫెర్రస్ అండ్ నాన్ ఫెర్రస్ స్క్రాప్స్, బ్యాటరీలు, యంత్రములు, వేస్టుపేపరు, బారిపేపాలు, వేస్ట్ ఆయిలు, గన్నీలు మొ॥ తేది 2-3-87 / పైనూరు, 6-3-87, 23-3-87 ఎం ఎస్.డి / జి ఎస్ / తిరువన్ (ఉ. 8-30గం) 11-3-87, 26-3-87 జి ఎస్ డి / పెరంబూరు, 27-3-87 ఎస్ ఎస్ డి/పొడనూరు, 18-3-87, 31-3-87 సి ఎ ఎస్ / అయనవరంనందు ఉ 10-30గంటలకు వేలము వేయబడును

Galley&Co., Madras-600002

బుచ్చిరెడ్డి పాలెంలో ముఖాముఖి పోటీ

బుచ్చిరెడ్డిపాలెం, మార్చి 2 : బుచ్చిరెడ్డిపాలెం మండలములో కాంగ్రెసు(ఐ) సి.పి.ఐ.యం పార్టీలు ముఖాముఖి పోరాటమునకు సన్నద్ధమయి తమ ఎన్నికల శంఖారావాలను పూరించాయి. ఇరు వర్గాలవారు ఎన్నికల కార్యాలయాలు ప్రారంభించి గోడలన్నిటి ప్రారంభంలో నింపుతున్నారు.

కాంగ్రెసు(ఐ)అభ్యర్థి శ్రీ మేనకూరు నారాయణరెడ్డి బుచ్చిరెడ్డిపాలెం నందు 1940 జన్మించారు బి.ఎ, డిగ్రీవరకు చదివి 1956లో శ్రీ నాగిరెడ్డి హరి కృష్ణప్రతాపరెడ్డి నాయకత్వంలోని పట్టణ యూత్ కాంగ్రెసులో ప్రవేశించి, 1970 నుండి 81 వరకు బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్‌గాను, 81నుండి 81 వరకు కోవూరు కో ఆపరేటివ్ థర్మల్ కర్మాగారముల డైరెక్టర్ పదవి బాధ్యతలు నిర్వహించారు

తెలుగుదేశం పొత్తులో సి.పి.ఐ.యం. పార్టి అభ్యర్థిగ పోటీచేస్తున్న దామర పల్లుగు గ్రామానికి చెందిన శ్రీ పాలిచెర్ల వెంకయ్య 1950లో మార్క్సిస్టుపార్టీలో ప్రవేశించి 1966 నుండి 81 వరకు దామరపల్లుగు సర్పంచ్‌గాను, కోవూరు మండల కైత సంఘం అధ్యక్షుడుగా కోవూరు మండల సి.పి.ఐ.యం. సెక్రటేరియట్ మెంబరుగా దామరపల్లుగు పార్టీ కార్యదర్శిగా, కోఆపరేటివ్ సొసైటి అధ్యక్షుడుగా వివిధ పదవులు నిర్వహించినారు. వీరు బడవ తరగతి వరకు చదివి హిందీ మధ్యమ పరీక్షలో ఉత్తీర్ణులైనారు. (క)

బరంపురంలో బ్రహ్మంగారి సవరాత్రి ఉత్సవాలు

బరంపురం, మార్చి 2 : స్థానిక రాళంవారి సత్రంవద్ద శ్రీ వీరబ్రహ్మం గారస్వామి 17వ సవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అకాళవాణి కథకులు శ్రీ తె. నారాయణ భాగవతార బ్రహ్మం గారిచరిత్ర కథాగానం చేశారు. కుమారి టి. సుందరాంబ, శ్రీమతి డి. సుగుణ కూడా హరికథాగానం చేశారు.

శ్రీ ధర్మపురి కృష్ణమూర్తి ప్రసంగించారు.

సిటీ హైస్కూలులో బహుమతి ప్రధానం

స్థానిక సిటీహైస్కూలులో ఇటీవల పెద్దమెత్తున బహుమతి ప్రధానంజరిగింది. ఈకార్యక్రమానికి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. హనుమంతరావు అధ్యక్షతన వహించారు. శ్రీ అవీవిటా ముఖ్యఅతిథిగావిచ్చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. శ్రీయుతులు చంద్రశేఖర మహాపాత్ర దర్శపురి కృష్ణమూర్తి, ఎ. రఘునాథ శర్మ, ఆర్.సి. సాహూ, ప్రసంగించారు.

శ్రీ డి. కన్నదాబు నిపేదిక చదివారు. శ్రీ ఇమ్మిడిశెట్టి రామచంద్రరావు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ డి. కృష్ణమూర్తి సందనసమర్పణ చేశారు. విద్యార్థులచే నాటకాలు ప్రదర్శింపబడినాయి. (క)

కానిస్టేబుల్‌కు కత్తిపోట్లు

మార్కాపురం, మార్చి 2 : ఇక్కడకు 8 కిలోమీటర్ల దూరంలో వున్న దేవరాజగట్టు సమీపంలో శుక్రవారం నాడు మాజీ సేరస్థుడిగా పేర్కొనబడుతున్న మల్లిగాడు అనే వ్యక్తి శ్రీ వై. ఆంజనేయులు అనే పోలీసుకానిస్టేబుల్‌ను కత్తితో పొడిచినట్లు తెలుస్తున్నది.

కత్తిపోట్లకుగురై అపస్మారకస్థితిలో పడిపోయిన కానిస్టేబుల్‌ను గుంటూరు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆయన పరిస్థితి ప్రమాదకరంగావుంది.

మార్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేరస్థుడు పరారీలో వున్నాడు.

కొన్ని కేసులతో సంబంధంవున్న మల్లిగాడు అనుచరులు అచూకీ తెలుసుకొనేందుకై మల్లిగాడిని ఒకకంట కనిపెట్టి వుండటానికి ఈ కానిస్టేబుల్‌ను నియమించాడు. ఇది గమనించిన మల్లిగాడు ఆ కానిస్టేబుల్‌ను కత్తితో గాయపరిచి పరారీ అయినట్లు పోలీసులు తెలియజేశారు. (క)

జాతీయస్థాయి ఎన్. ఎస్. ఎస్. సలహాదారు ప్రొ॥ రాజు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 2 : ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఎన్. ఎస్. ఎస్. (జాతీయ సేవా పథకం) ప్రత్యేకసలహాదారుగానూ, ప్రోగ్రామ్సు కో-ఆర్డినేటర్‌గానూ పనిచేస్తున్న ప్రొ॥ బి.ఆర్. కె. రాజు, కేంద్రప్రభుత్వం (మానవ వనరుల అభివృద్ధి మంత్రివర్గం)లో జాతీయ స్థాయిలో "ప్రోగ్రామ్సు ఎడ్వయిజర్, ఎన్. ఎస్. ఎస్"గా నియమించబడ్డారు. వివిధ రాష్ట్రాలలో వున్న విశ్వ విద్యాలయాలలోని ఎన్.ఎస్.ఎస్. విభాగాల కార్యకలాపాలని పర్యవేక్షించడం, సమన్వయ పరచడం, కార్యక్రమాన్ని రూపొందించడం వీరి పని. ఢిల్లీలోవుండి వీరు ఈ కార్యక్రమాల్ని నిర్వహిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ వుంటారు. వీరు 3 లేక 5 సంవత్సరాలు ఈ పదవిలో వుంటారు.

గ్రామాల దత్తత, మురికివాడలదత్తత చెట్లు నాటడం, ఎన్. ఎస్. ఎస్. కార్యక్రమాలలో ప్రాధాన్యం వహిస్తాయని తెలియచేశారు. సంస్థాగతమైన కార్యక్రమాల్ని రూపొందించడం, అమలు పరుస్తున్న కార్యక్రమాలలో నిర్దుష్టతకి కృషి చేయడం తమ లక్ష్యంగా వుంటుందని ప్రొ॥ రాజు తెలియచేశారు.

విద్యార్జనలో పతక గ్రహీత విజయ కృషి

భీమవరం, మార్చి 2 : స్థానిక భారత విద్యాభవన్ పబ్లిక్ స్కూలు విద్యార్థిని బస్వా విజయకృష్ణ గత సంవత్సరంలో పదవ తరగతిలో మంచి మార్కులు సంపాదించినందుకు స్కూల్లో ర్యాంకు పొందినందుకు మూడు బంగారు పతకాలు గెలుచుకొన్న ఘనత విజయకృష్ణకు దక్కింది. విజయకృష్ణ యిప్పుడు భారత విద్యాభవన్‌లో 11వ తరగతి చదువుతున్నాడు.

ఒక ప్రత్యేక సభలో ఈ విద్యార్థికి బంగారు పతకాలు విజయవాడ డివిజనల్ మేనేజరు శ్రీ యం. రాజారావు అందజేశారు. పాఠశాలలో మొత్తంగా ఎక్కువ మార్కులు వచ్చినందుకుకూడా విద్యార్థిని అభినందించారు.

ఈ విద్యార్థి 8వ తరగతినుంచి కూడా మంచి మార్కులు వచ్చినందుకు అనేక బహుమతులు పొందాడు. పలువురు వ్యక్తులు విద్యాభవన్ ప్రిన్సిపాల్ శ్రీసేగ కూడా విద్యార్థిని అభినందించారు. (వి)

బరంపురంలో ఘంటసాల వర్ధంతి

బరంపురం, మార్చి 2 : రాగతరంగిణి అధ్వర్యాన అమరగాయకుడు ఘంటసాల వర్ధంతి సందర్భంగా 3వ అఖిల భారత తెలుగు సినీమా పాటలపోటీ జరిగింది. సుప్రసిద్ధ చిత్రలేఖకుడు శ్రీ జి. ఎస్. ప్రకాశరావు ఘంటసాల తైలవర్ణ చిత్రాన్ని సజీవంగా చిత్రించారు. అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ప్రసిద్ధ గాయకుడు శ్రీ రఘునాథ పాణిగ్రాహి యీ చిత్ర పటావిష్కరణ గావించారు. ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ మాజీ ఉపాధ్యక్షులు, కళా పరిపూర్ణ శ్రీ సుంకర కనకారావు శ్రీ పాణిగ్రాహికి కాశ్మీరు శాలువలోను, చిత్ర కళాకారుడు శ్రీ ప్రకాశరావును కాశ్మీరు శాలువలను కప్పి సత్కరించారు.

శ్రీ పాణిగ్రాహి తెలుగులో ప్రసంగిస్తూ, అమరగాయకుడు ఘంటసాలతో తనకుండే సన్నిహితత్వ సంబంధం. ఆనాటి చలనచిత్ర దర్శకులు - సంగీత దర్శకులు తన గురువు అయిన శ్రీ రాజేశ్వరరావుల ప్రేమాభిమానాల గూర్చి తెలియచేస్తూ, ఒక అష్టపది పాడి జోహార్లు అర్పించారు.

ఆంధ్ర - ఒరిస్సా యితర ప్రాంతాల నుండి అరవైమంది గాయనీగాయకులు ఈ పోటీలో పాల్గొన్నారు శ్రీ సుంకర కనకారావు, శ్రీమతి విజయలక్ష్మీనాయుడు శ్రీ కాశ్యప న్యాయనిర్దేశకులుగా వ్యవహరించారు. ప్రకాశం హాలు శ్రోతలతో నిండిపోయింది.

బహుమతి ప్రదానోత్సవ సభకు ప్రముఖ రచయిత, నెలుదు శ్రీ వి. కుమార్ అధ్యక్షత వహించారు. శ్రీ సుంకర కనకారావు ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతు లందించారు. ముఖ్య వక్తగా సుప్రసిద్ధ కళాకారుడు, రచయిత, జర్నలిస్టు శ్రీ దర్శపురి కృష్ణమూర్తి, ఘంటసాల అంత గొప్పగాయకుడు కావడానికి శాస్త్రీయ సంగీతంలో ఓనామాలు కావడమే నని, శాస్త్రీయ సంగీతం పునాదిగా ఉన్నవాడే ఎవరైనా గాయకలోకంలో నిలబడగలరని అన్నాడు.

కడుణశ్రీ కళాసమితి కార్యదర్శి శ్రీ కె వెంకట్రావు స్వాగతం పలికారు. పర్లాకిమిడి దారికలు కుమారి ఆర్. విజయలక్ష్మి, కుమారి బి సౌజన్య, చిన్నారిదాల శైలజల కూచిపూడి-జానపద నృత్యాలు ఏంతగానో ఆకర్షించాయి శ్రీ బి హెచ్ మగిరి నట్టువాంగం, శ్రీ దర్శనాప తబలలో సహకరించారు.

బహుమతులు - విజేతలు అందించిన వివిధ సంస్థలు ఉదారులైన దాతలకు రాగతరంగిణి కార్యదర్శి శ్రీ బ్రహ్మారి, శ్రీ సి జగన్‌మోహన్ ధన్యవాదాలు తెలిపారు. (క)

పిఠాపురంలో బీమా బ్రాంచి

పిఠాపురం, మార్చి 2 : ఎల్.ఐ.సి. జోనల్ మేనేజరు శ్రీ యు.లక్ష్మీనారాయణ స్థానిక భీమా కార్యాలయం బ్రాంచిని ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాలో ఈ బ్రాంచి ఎనిమిదవ బ్రాంచి అని అన్నారు.

ఈ సరళ అవ్యయతవహించిన విశాఖపట్టణం డివిజనల్ మేనేజర్ శ్రీ ఎం. సీతారామయ్య మాట్లాడుతూ, ఈ బ్రాంచి విశాఖపట్టణంపరిధిలో 20వ బ్రాంచిఅని, ఈ బ్రాంచి ఇక్కడ పెట్టడానికి ముఖ్య కారణం ఎల్.ఐ.సి. అభివృద్ధి అధికారి శ్రీ వై.వి. వెంకటేశ్వరరావు కృషి అని అన్నారు.

ఈ సభలో స్థానిక ఎల్.ఐ.సి.బ్రాంచి మేనేజరు శ్రీ వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ మేనేజరు శ్రీ కె.వి. కృష్ణమూర్తి, శ్రీ వై.వి. వెంకటేశ్వరరావు, భీమా ఏజంట్లు మొదలగువారు కూడా ప్రసంగించారు.

పెరవలి మండలంలో తె. దే. ప్రచారం

అన్నవరప్పాడు, మార్చి 2 : శ్రీ ఏర్రా నారాయణస్వామి (నెక్కర్లు), స్థానిక మంత్రిశ్రీ ప్రత్తి మణమ్మ జిల్లా తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు శ్రీ మన్నె సత్యనారాయణదాబు, పెరవలి మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు డా॥ బుద్ధన ప్రభాకరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కుందుల రాముడు, శ్రీ ఏం. పోతురాజులు కావవరం గ్రామం నుండి ఎన్నికల పర్యటన ప్రారంభించి, కావవరం, రేపల్లి, కానూరు, పెరవలి, నల్లకుంటవారి పాలెం, ముక్కామల, ఖండవల్లి, ఉమ్మిడివారిపాలెం, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు, పిట్టలమేమవరం గ్రామాలలో పర్యటించినారు.

రేపల్లి గ్రామంలో శ్రీ సత్యనారాయణదాబు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం పేదల పెన్షిదని రైతులకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని అయితే కాంగ్రెస్ పార్టీవారు మాత్రం తెలుగుదేశం పార్టీని దుష్ప్రచారం పోస్తున్నారని అయా ప్రకటనలు నమ్మవద్దని, తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పెరవలి గ్రామంలో ప్రజా పరిషత్తు అధ్యక్షులు బుద్ధన ప్రభాకరరావు మాట్లాడుతూ, పెరవలిగ్రామంలో ఇంకా ఎన్నో వసతులు కల్పించుకోవలసి ఉందని అవసరాలు అందువాటలో తీర్చుకొనేందుకు రేపు ఎన్నికలలో తెలుగుదేశంపార్టీని గెలిపించాలని అన్నాడు. (క)

తీపర్రులో తె.దే. ఎన్నికల కార్యాలయం

అన్నవరప్పాడు, మార్చి 2 : పెరవలి మండల పరిధిలోని తీపర్రుగ్రామంలో ఎన్నికల తెలుగుదేశం కార్యాలయాన్ని శ్రీ కళ నంజేమణాళా పంతిణి శ్రీమతి ప్రత్తి మణమ్మ ప్రారంభించగా జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ మన్నె సత్యనారాయణ దాబు పతాకావిష్కరణ చేశారు. అన్నవరప్పాడు, మల్లేశ్వరం, గ్రామాలలో తెలుగుదేశం కార్యాలయాలను జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడుగా పోటీచేస్తున్న శ్రీ ఏర్రా నారాయణస్వామి ప్రారంభించారు. మల్లేశ్వరం గ్రామంలో శ్రీ మన్నె సత్యనారాయణదాబు పతాకావిష్కరణ చేశారు. (క)

రాజోలు తాలూకా ఎన్జీఓ సంఘ కార్యవర్గం

రాజోలు, మార్చి 2: రాజోలు తాలూకా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ దిగువ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది.

అధ్యక్షులు శ్రీ ఎస్. గోపాలకృష్ణ, ఆసోసియేట్ అధ్యక్షులు: శ్రీ జి. వి వి. సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఆర్ గోపాలరావు, కె. ఇబ్రాయిల్, సోమేశ్వరస్వామి, కార్యదర్శి: శ్రీ ఎ. శంకరరావు. సహాయ కార్యదర్శి. శ్రీ మీరాసాహెబ్, శ్రీ కె. సత్యనారాయణమూర్తి, టి. సత్యనారాయణమూర్తి, కోశాధికారి: శ్రీ ఆర్. రామకృష్ణంరాజు. ఎన్నికాధికారిగా శ్రీ ఎ. రంగారావు వ్యవహరించిరి. (క)

తాటిపాక-రాజోలు రోడ్డు దుస్థితి

తాటిపాక, మార్చి 2 : తాటిపాక నుండి రాజోలు, పాశర్లపూడి వెళ్ళే రోడ్డుకు కొన్నిచోట్ల మరమ్మతులు చేశారు. వరదలకు కొన్నిచోట్ల రోడ్డు కొట్టుకుపోయింది. గోతులుగాఉంది, ఈరోడ్డు మరమ్మతు జరిపించవలసిందిగా ప్రజలు కోరుచున్నారు. (క)

వక్తృత్వ పోటీలో కృష్ణమోహిని ప్రతిభ

బొబ్బిలి మార్చి 2 : ఇటీవల ఇక్కడ జరిగిన రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక వస్తు ప్రదర్శనలో భాగంగా రాష్ట్రస్థాయి వక్తృత్వపోటీ "రాబోయే కాలంలో ప్రత్యామ్నాయ శక్తివనరులు" అనే అంశముపైనిర్వహించబడగా తెలుగు సంస్థానం ఉన్నత పాఠశాల విద్యార్థిని కుమారి వానిరెడ్డి కృష్ణమోహిని రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందింది.

ఈ బాలిక గతంలో "కామెల్ ఆర్ట్స్ కాంపిటేషన్"లో పాల్గొని ప్రశంసాపత్రాలు పొందింది.

వలు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో పాల్గొని బహుమతులు పొందింది. ఈ బాలికని ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ శ్రీ రావు వెంకట జగన్నాథస్వామి ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.వి.జి. రామచంద్రరావు, తదితర ఉపాధ్యాయబృందం అభినందించి ఆశీస్సులందించారు. (వి)

కాఫీ బోర్డు

బెంగుళూరు

Advt. No. 9/87 Dt. 23-2 1987

కిస్యూటి డైరెక్టర్ (సర్వే), కాఫీబోర్డు, నెం. 47-11-20/3 ద్వారకానగర్, విశాఖపట్నం-530 016 (ఆంధ్రప్రదేశ్) వారి కార్యాలయంలో ఈ దిగువ తెలియపర్చిన ఉద్యోగాలకు రిజిస్టైన అధికారుల నుండి దరకాస్తులు కోరబడుచున్నవి.

	ఉద్యోగం పేరు	ఖాళీల సంఖ్య	జీతం స్కేలు
1.	సర్వేయర్	ఒకటి	రు. 2000-60-2300-ఇబి-75-3200
2.	డ్రాఫ్ట్స్‌మన్	ఒకటి	రు. 1640-60-2600-ఇబి-75-2900

నియామకపు నిబంధనలు :

1 ఉద్యోగంలో కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమింపబడెడది ఇది నాలుగు సంవత్సరములకుగాని లేదా నాన్ ఫ్రెడిబనల్ పీరియాలో కాఫీ ఏరియాల సర్వే కార్యక్రమం పూర్తగునంతవరకు గాని, ఏది ముందు అయితే, అంతవరకు కొనసాగును ఇదుపరిమితులపాట ఒక నెలముందు నోటీసుతో ఉద్యోగం రద్దు చేసుకొనవచ్చును.

2 పెన్షనర్ల విషయంలో పునః నియామకంపై వేతన నిర్ణయమును సంబంధించిన నిబంధనలకు లోబడిపుండే O. M No. 8(34) E III/57 dt 25th November 1958 మరియు దరిమిలా సవరణలకు లోబడే కన్సాలిడేటెడ్‌గా జీతం నిర్ణయించబడును.

3 బోర్డు నిబంధనల మేరకు అంటే కేంద్రప్రభుత్వంలో అమల్లోవున్న పద్ధతి ప్రకారమే రీవు/ప్రయాణ భత్యము/డెటుటీ అలవెన్సులు యివ్వబడును

4 కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగంలో నియమింపబడుదుడు. కాపు సభ్యుడు గ్రాట్యుయిటీ స్కీము అన్వయించదు.

5 పైన 2వ పేరాలో తెలియజేసిన విధంగా ప్రారంభిక వేతనము నిర్ణయించిన విషయము, ఆ ఉద్యోగపు పైమ్‌స్కేలులో సాధారణ యింక్రిమెంట్లు అనుమతింపబడును. అయితే, అతని వేతనం మరియు గ్రాస్ పెన్షన్/రిటైర్‌మెంటు ప్రయోజనాలద్వారా లబ్ధిపొందిన పెన్షన్‌రోల్సు నెలకు రు 3500లకు మించరాదు. (రు. 3500/-దాగా వున్న ఈ మొత్తం సవరించే అవకాశంవుంది.)

పై తరహా ఉద్యోగాలలో పనిచేసి రిటైరై బోర్డులో పనిచేయుటకు ఉత్సాహం కలిగియున్నవారు తమ దరకాస్తులను పూర్తి బయోడేటాతో - అర్హతలు, అనుభవము, చివరిగాతీసిన వేతనము, స్కేలు, ఏ తేది నుంచి ఆ స్కేలు ప్రకారం చేసినది, పెన్షన్ మొత్తం, డి.వి.ఆర్.ఎస్. మొత్తం, ఇతర వివరములైన రిటైర్‌మెంటు ప్రయోజనాలు మొదలైన వివరాలతో ఈ దిగువ సంతకపు దారునికి 31-3-87న లోగా అందునట్లు పంపారి

కవరుపైన "Application for the Post of Surveyor/Draftsman" అని స్పష్టంగా వ్రాయవలెను

వి. షణ్ముగం,
సెక్రటరి (ఇన్‌చార్జి),
కాఫీబోర్డు, బెంగుళూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్.సి.నెం డబ్ల్యు2/2422/87, తేది: 24-2-87

నమూనా-2 ఎ

పెద్దాపురం, మార్చి 2 : స్త్రీ సంక్షేమాన్ని అకాంక్షించి వారి ప్రగతికి దోహదపడే అభ్యర్థులను గెలిపించుటయే ప్రధాన కర్తవ్యమని, రాజకీయ చతురత చూపి, తమ ఉనికిని ఆకట్టుకొన్నవారిని దూరంగా ఉంచాలని చేట్లపాంధ్ర రాష్ట్ర మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి ఆర్. సావిత్రి మహిళామండలిలో జరిగిన కార్యక్రమంలో ఉద్బోధించారు. ముఖ్యంగా రాజోలు మండల జిల్లాపరిషత్ ఎన్నికలలో శ్రీ లకు శ్రీకాకుళంజిల్లా కేటాయించినంటున అభ్యర్థినుల నైతిక విలువలు తెలిసికొని, సరైన అభ్యర్థినికి వోటు చేసి గెలుపొందించడలనిందిగా ఆమె మహిళా అభ్యర్థినులను కోరారు.

పెక్కులిమండలఅభ్యర్థులు

పెద్దాపురం మండలంలో తెలుగుదేశం తరపున దాపరి గణపతి, కాంగ్రెస్-ఐ తరపున సంపదిరావు రామారావు, బి. జె పి. తరపున మహాకేశనదేవు రంగంలో మిగిలారు. తెలుగుదేశం, కాంగ్రెస్-ఐ అభ్యర్థులు కాళంగి కులానికి చెందినవారు తెలుగుదేశం అభ్యర్థికి మాజీ శాసనసభ్యులు చిమ్మిడి నారాయణ అండఉంటే, కాంగ్రెస్(ఐ) అభ్యర్థికి స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ సర్దాడు లోకనాధంనాయుడు మద్దతుకలదు. తెలుగుదేశం, కాంగ్రెస్వారు పైపోట్లాలు తనకు కాస్తా కొసమెరుపు కాగలవని బి జె పి అభ్యర్థి శ్రీ మహాకేశనదేవు అంటున్నారు. (ర)

ఒంగోలుతె.దే.లోఅసంతృప్తి

ఒంగోలు, మార్చి 2 : రాజోలు పురపాలక సంఘ ఎన్నికల సందర్భంగా స్థానిక తెలుగు దేశం పార్టీ టిక్కెటు ఎక్కడో పక్కజిల్లాకు చెందిన శ్రీ టి. పాండురావుకు ఇవ్వడంలో స్థానిక తెలుగుదేశం పార్టీవర్గాలలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది స్థానిక ఎమ్. ఎల్. ఎ. శ్రీ పొనుగుపాటి కోటేశ్వరరావు చివరి క్షణం వరకు కొంతమందిని తన చుట్టు తిప్పుకొని చివరకు రిక్తహస్తం చూపించడంతో, కొందరు భగ్గుమంటున్నారు. వీరిలో కొంత మంది రాజోలు పురపాలక సంఘం ఎన్నికలలో తెలుగు దేశానికి వ్యతిరేకంగా పని చేయవచ్చునని, ఇంకా కొంతమంది, స్థబ్దుగా ఉండవచ్చునని. మరికొంతమంది తిరుగుబాటుతో ఇండిపెండెంట్లుగా నిలబడవచ్చునని తెలుస్తోంది.

స్థానిక వైశ్య ప్రముఖుడు శ్రీ అల పాటి రంగయ్య మాజీ కౌన్సిలర్ శ్రీ ఆడా కోటేశ్వరరావు తెలుగుదేశంపార్టీ అభ్యర్థిత్వానికి టిక్కెట్లు ఇప్పిస్తానని బాగానం చేసి చివరికి వారికికూడా టిక్కెట్లు ఇవ్వడంలో స్థానిక ఎమ్ ఎల్. ఎ. విఫలము అయినట్లు రాజకీయ భొగట్టా.

ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రంగప్రవేశం చేసిన శ్రీ పాండు శివరావు స్థానికుడు కాకపోగా పక్కజిల్లా ప్రాంతానికి వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తూ వుంటున్నాడు. ఇతని గతచరిత్రపై అనేక వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో కూడ తీవ్ర అసంతృప్తిలోనేయినట్లు రాజకీయ భోగట్టా. (పి)

ఇంకొల్లులో! పశువైద్య శిబిరం

ఇంకొల్లు, మార్చి 2 : ఇంకొల్లు పశు వైద్యశాల ఆవరణలో మార్చి 4వ తేదీ నుండి స్థానిక హైదరాబాద్ టేటు ద్యాంకు ఆఫీసరుల క్లబ్ సహాయంలో పశు వైద్యశిబిరం నిర్వహించనున్నారు. డా॥ కె వి. రమణారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్య అతిథులుగా శ్రీ ఎ వి. సీతాపతి డా॥ వి రామమూర్తినాయుడు, డా॥ ఆర్. కోటేశ్వరరావు, డా॥ వి. కృష్ణారావు హాజరు కాగలరనుకొంటున్నారు శిబిర నిర్వహణలో డా॥ కె వి రమణారెడ్డి (డిప్యూటి డైరెక్టరు పశు సంవర్ధకశాఖ ఒంగోలు) డా॥ చంద్రశేఖరం (అసిస్టెంటు డైరెక్టరు పశువైద్య సేకరణ కేంద్రము ఒంగోలు) డా॥ వి. నారాయణరెడ్డి (అసిస్టెంటు డైరెక్టరు పశువైద్యశాల ఒంగోలు) డా॥ యస్ యన్. కుర్లా (అసిస్టెంటు డైరెక్టరు పశు ఆరోగ్య కేంద్రం ఒంగోలు) డా॥ టి వెంకటేశ్వర్లు (వెటర్నరి అసిస్టెంటు సర్జన్ పశు వీర్య సేకరణ కేంద్రం ఒంగోలు) డా॥ ఆర్. రంగారెడ్డి (వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ సంచార పశు వైద్యశాల ఒంగోలు) డా॥ కె కె రాజు (వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ గ్రామీణ విస్తరణ కేంద్రము మార్కాపురం) డా॥ జి.వి నారాయణ (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కారంచేడు) గారలు పాల్గొనవున్నారు (ర)

మార్కాపురంలో హత్య

మార్కాపురం, మార్చి 2 : ఇక్కడి రామలక్ష్మమ్మపేటలో వుంటున్న విద్యుత్ కార్యాలయం ఉద్యోగి శ్రీ రామిరెడ్డి శనివారంనాడు తన భార్య మరణించి వుండటాన్ని గమనించి పోలీసులకు విన్నవించాడు.

అమె ముక్కుపుడక, చెవిరింగులు, మంగళసూత్రం సహా 2వేల రూపాయలు దొంగిలించబడినట్లు తెలియవచ్చింది. దుండగుడు అమె గొంతు నులిమి హత్య చేసి అవి చేజిక్కించుకు పోయినట్లు పోలీసులు తెలిపారు.

వీరి ఇంటికి పొడుగున వున్న ఈశ్వరయ్య అనే మాజీ సైన్యోద్యోగి తాడు దాడికి ఒడిగట్టి వుంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

శ్రీ వి.వి. రమణారావు అధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ హత్య పట్టణ ప్రజలలో సంచలనం కలిగించింది. (ర)

జంగారెడ్డిగూడెం కళాశాల వార్షికోత్సవం

జంగారెడ్డిగూడెం, మార్చి 2 : విద్యార్థినీ విద్యార్థులు ప్రమాణికతతో మెరిగి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవలసిందిగా ఇక్కడ జరిగిన ఎస్ డి ఎస్ జె. కళాశాల 15వ వార్షికోత్సవ సభలో పలువురు పెద్దలు సలహా చెప్పారు.

ఉద్యోగం కోసమే "చదువు కాదనిగా శ్రీ అంజనేయులు సలహా యిచ్చారు.

వార్షికోత్సవ ప్రధానవక్తగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సుబ్రమణ్యేశ్వరరాజు మాట్లాడుతూ ఈ కాలేజీకి మంచి క్రమశిక్షణగల కాలేజీగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఆ ఖ్యాతిని నేటి విద్యార్థినీ విద్యార్థులు నిలబెట్టాలని అన్నారు.

సమావేశంలో సర్పంచ్ శ్రీ కాపర్లు నరశింహమూర్తి పాల్గొనారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. వి. రామా అధ్యక్షత వహించారు శ్రీ రామమోహన్ లలిత సంగీతంలోని కొన్ని విశేషాలు సభికులకు పాడి మరి వివరించారు.

ఈ కార్యక్రమం అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలకు, కళాశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన అటల పోటీలలోని విజేతలకు డా॥ ఎస్. లక్ష్మి బహుమతి ప్రదానం చేసారు (ర)

మరుగుపడినమహాశివుడు



గురజాల, మార్చి 2 : పలనాటి సీమకు రాజధానిగా వెలుగొందినగురజాలలో పల్లవ రాజుల హయాంలో 24 వందల సంవత్సరాలకు పూర్వం నిర్మింపబడిన ముక్కంటేశ్వరస్వామి దేవాలయం 14 వందల సంవత్సరాల వరకూ దివ్యక్షేత్రంగా వెలుగొందింది గడిచిన 10 వందల సంవత్సరాలక్రితం పలనాడురాజు పలనాటిని పాలించే రోజులలో మంత్రులైన బ్రహ్మనాయుడూ, నాగమ్మల మత విరోధాలవల్ల పలనాడు పరిసరాలోపాటు ముక్కంటేశ్వరుని దేవాలయం కూడా శిథిలమై పోయింది. నాటి నుండి నేటి వరకూ ఆలయ ప్రాంగణం ఎడవుదిబ్బలతోనూ, భయంకర విషజంతువులతోనూ, పొదలతోనూ, మలమూత్రవిసర్జనస్థలంగా మారింది. ముక్కంటేశ్వరస్వామి వారి అభరణాలు, వాహనాలు, మాన్యములు ఏనాటి ధర్మకర్తలచేత అంచి చేయబడ్డాయో, తర్వాతంతర అధికారులకు మాత్రమే తెలిసివుంటుంది పది సంవత్సరాల క్రితం కొందరు దుండగులు ముక్కంటేశ్వరస్వామి ప్రతిష్ఠాకాలంలో మూలవిరాట్ క్రింద భూస్థాపితం చేయబడిన నవరత్న కనకాభరణాల కోసం ప్రతిష్ఠా రింగాన్ని పెకలించి, నందీశ్వరుని తొలగించి, పొనుపట్టం క్రింద నిధిని కొల్లగొట్టి పోగా, అనాటి గ్రామపెద్దలు దిక్కులేకపడివున్న శివలింగాన్ని వీరభద్ర దేవాలయంలో చేర్చి కాపాడగలిగారు. దుర్గందపు మడుగులో దుర్గతిపాలైన ముక్కంటేశ్వర దేవాలయం నేటికి మరలా మార్కాపురపు వెంకటేశ్వర్లు అను బైరాగి సంకల్పంతో శ్రీ జక్కా వీరయ్య (అధ్యక్షులు). శ్రీ నల్లా పెద రాములు (కార్యవర్గి). శ్రీ మహంకాళి కాంతయ్య (ఉపాధ్యక్షులు). శ్రీ రావుల చెన్నకేశ్వరరావు (సహాయ కార్యదర్శి). శ్రీ నెలవెల్లి వెంకటేశ్వర్లు(కోశాధికారి). శ్రీ పేకి సోమలింగాచారి(సంఘకమిటీ) శ్రీయులు కుర్రి శివయ్య, మహంకాళి శివయ్య, యలమంచిలి ప్రసాద్, మువ్వా కృష్ణమూర్తి, ముళ్ళపాటి బ్రహ్మయ్య, వెలవెల్లి అమరలింగయ్యలతో ఆలయ పునరుద్ధరణ కమిటీఏర్పడింది శాలూకా, మండల గ్రామాధికారుల ఆశీర్వచనాలతో గ్రామస్తుల అదరాభిమానాలతో భక్తుల ఆర్థిక సహాయంతో మహాశివరాత్రి పర్వదినాన వేదోక్తంగాముక్కంటేశ్వరస్వామి జ్యోతి ప్రతిష్ఠ జరిగింది పురావస్తు శాఖాధికారులు, దాతలూ ముక్కంటేశ్వర దేవాలయ దుస్థితిని గమనించి తగు రీతిని సహాయం చేయవలసిందిగా గురజాల ప్రజలు దేవాలయ కమిటి వారు కోరుతున్నారు.

శ్రీకాకుళం కళాశాల విద్యార్థుల ప్రతిభ

శ్రీకాకుళం, మార్చి 2 . ఇటీవల ఒక్కిలిలో జరిగిన జిల్లా స్థాయి ఇంటర్ కాలేజీ యువజనోత్సవాలలో ఇక్కడి ప్రభుత్వ కళాశాల తాతీయ సేవా పథకం విద్యార్థుల బృందం బహుమతి కె. కరుణాకరరావు నాయకత్వంలో పాల్గొంది.

సాంస్కృతిక సాహిత్య క్రీడా పోటీలలో రిలేవిద్యార్థుల పక్కనిప్రతిభచూపినందుకు కళాశాల ప్రిన్సిపాల్ బి బి.ఆర్. కృష్ణమూర్తి అభినందించారు

100 మీ, 200 మీ, 400 మీ. పరుగులో ఎ. మోహనరాజు ప్రథమ స్థానం సంపాదించారు. తెలుగు డిబేట్లో బి. దయానిధి, హెచ్. సాయిరాంలబంధ ప్రథమ స్థానం సంపాదించారు ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్లో కె ఎస్. ఎస్. ప్రసాదు ప్రథమ స్థానం సంపాదించారు. క్విక్ పోటీలో కె కరుణాకరరావు, బి. దయానిధిల జంట ద్వితీయ స్థానం సంపాదించారు ఆంగ్ల వ్యాసరచన పోటీలో వి గోవిందరావు ప్రథమస్థానం సంపాదించారు. 4 × 100 మీ రిలేలో ఎ మోహనరాజు, కె. కరుణాకరరావు వి. రాజశేఖరరావు. బి. హరినారాయణ ద్వితీయ స్థానం సంపాదించారు (ర)

ఇచ్ఛాపురంలో 2500 మంది తె.దే.కి రాజీనామా

ఇచ్ఛాపురం, మార్చి 2 : తెలుగుదేశంపార్టీ సభ్యురాలు శ్రీమతి పద్మావతి 2500 మంది కార్యకర్తలతో ఆపార్టీకి రాజీనామా యిచ్చి కాంగ్రెస్ (ఐ)లో చేరారు.

మాజీ మంత్రి శ్రీ ఎం తులసీదాస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సూర్య భాస్కరరావు, యువజన కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ జి హరిబాబు, జిల్లా కాంగ్రెస్కమిటీ అధ్యక్షుడు శ్రీ డి శ్రీరాములు, మరి కొంత మంది కాంగ్రెస్ (ఐ) నాయకుల సమక్షంలో ఆమె కాంగ్రెస్పార్టీలో చేరారు

ఇచ్ఛాపురం మున్సిపల్ ఎన్నికలలో అధ్యక్ష పదవికి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ టిక్కెట్కోసం దరఖాస్తు చేయగా యింత వరకు అది దృవీకరింపబడలేదు లంకేశాక ఆమెకుమద్దతు లభించకపోవటంతోతెలుగుదేశానికి రాజీనామా యిచ్చి కాంగ్రెస్ టిక్కెట్పై పోటీ చేస్తున్నట్ట. (ర)

1986వ సంవత్సరానికి రాష్ట్ర పోలీసు సేవా పతకాలు పొందిన శ్రీకాకుళం జిల్లా పోలీసు సిబ్బంది. ఎడమనుంచి వరుసగా శ్రీ ఆర్. నాగేశ్వరరావు (హెడ్ కానిస్టేబుల్). శ్రీ వి. అదినారాయణ (హెడ్ కానిస్టేబుల్). శ్రీ కె. అప్పలస్వామి (పోలీసు కానిస్టేబుల్).

భూసేకరణ ప్రకటన

నమూనా - 2ఎ

జి.ఓ.ఆర్.టి. నెం.122, తేదీ : 13-2-87

భూసేకరణ చట్టము 1894 యొక్క సెక్షను 4(1) క్రింద నోటిఫికేషన్

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కృష్ణాజిల్లా, మైలవరం మండలము, వెల్వడం గ్రామములో వున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే వెల్వడం మేజరు నందిగామ మైనరు కి మీ 0 000నుండి కి.మీ. 1 000వరకు త్రవ్వుటనిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923 భూసేకరణ (సవరణచట్టం) 1923లో38వచట్టం ద్వారాను, 1956వ సంవత్సరపు నాగార్జునసాగర్ ప్రాజెక్టు 32వ చట్టము ద్వారాను, సవరించిన విధంగా వుంటే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విధానపు (1) వ ఉపవిధానము లోని నిబంధనలనుసరించి ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుకనిమిత్తం ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమయింది ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 4వ విధానపు (2)వ ఉప విధానం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటికలెక్టరు, యల్ ఎ యస్ యస్ పి, జగ్గయ్యపేటకు ఆయన సిబ్బందికి, పనివారికి యిందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17 వ విధానపు (4)వ ఉప విధానం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవలసిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఎ విధానపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

గ్రామము : వెల్వడం మండలము : మైలవరం జిల్లా : కృష్ణా

భూమి యొక్క వివరణ	సర్వే నెం.	పట్టాదారు లేక అనుభవదారు	విస్తీర్ణము ఎ.సెం.	సాగుభూమి లేక బంజరు
సర్కారు పుంజి	112-3బి	దావులూరు ఎమూలయ్య	1-12	సాగుభూమి
"	110-1ఎ2	అనిపయ్య కుమారుడు పెద్దిరోయిన కోటయ్య	0-64	"
"	110-1ఎ2	గురిజం గోపాలరావు	0-10	"
"	113-2బి	లకిరెడ్డి రంగారెడ్డి	0-04	"
"	113-3బి	లకిరెడ్డి రంగారెడ్డి	0-07	"
"	113-4బి	వెల్లంకి గురవయ్య బసవయ్య, కోటయ్య	0-89	"
"	114-1ఎ2	యరమల చినవెంకటరెడ్డి	0-04	"
"	140-3బి	తుండేటి వీరస్వామి	0-01	"
"	140-4ఎ1	చెల్లయ్య భార్య బొడ్డు కనకమ్మ	0-18	"
"	140-5ఎ2	-డిటో-	0-37	"
"	140-6ఎ2	యరమల చిన్నవెంకటరెడ్డి	0-35	"
"	140-6బి1	బొడ్డు వెంకటేశ్వరరావు	0-03	"
"	139-2	యరమల వెంకటరెడ్డి	0-88	"
"	121-1బి	యరమల తిరుమలరెడ్డి	0-37	"
"	121-6బి	కుడుముల వెంకటరెడ్డి	0-01	"
"	121-7బి	కుడుముల బ్రహ్మారెడ్డి	0-03	"
"	121-8	యరమల తిరుమలరెడ్డి	0-13	"
"	121-9బి	యరమల బ్రహ్మారెడ్డి	0-30	"
"	121-11ఎ	పాత కోటిరెడ్డి	0-03	"
"	111-12బి	యరమల రేషిరెడ్డి	0-42	"
"	122-7బి	ఎండూరి అప్పయ్య	0-29	"
"	122-2బి	లకిరెడ్డి తిమ్మారెడ్డి	0-39	"
"	123-3బి	లకిరెడ్డి వెంకటరెడ్డి	0-04	"
		మొత్తం : ఎక. 6-73 సెంట్లు		

(సం) పి. కృష్ణమూర్తి,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

తెలుగుసమాచారం: CIPR No.956/Advt-1/C2/87/dt.27-2-87.

రేపల్లె మండలంలో పోటీ అభ్యర్థులు

రేపల్లె, మార్చి 2: మండల ప్రజా పరిషత్‌కు నామినేషను వేసినవారు ఉప సంహరణ చేసుకున్న తరువాత ఎన్ని గెలుపు రంగంలో పోటీకి వున్న అభ్యర్థులు.

రేపల్లె: రేపల్లె మండలంలో 18 రెవెన్యూగ్రామాలు కలవు. ఓటరులలో పురుషులు 20,046 మంది, స్త్రీలు 20,741. పోలింగ్‌బూతులు 55. శ్రీ ఎనగళ్ళ నాందారయ్య(తె దే). శ్రీ మేకా సూర్యప్రకాశరావు (కాం)లు అధ్యక్ష పదవికి ముఖాముఖి పోటీలో వున్నారు. ఇది షె. బ. రి. స్థానం.

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలంలో 12 రెవెన్యూ గ్రామాలు కలవు. ఓటరులలో పురుషులు 17.902, స్త్రీలు 17.609. పోలింగ్ బూతులు 44. డా॥ మంటా పున్నారావు (తె దే). శ్రీ అంబె వెంకటేశ్వర్లు (కాం). శ్రీ మహమ్మద్ రియాజుద్దీన్‌లు పోటీలో ఉన్నారు. ఇది జనరల్ స్థానం.

చెరుకుపల్లి: చెరుకుపల్లి మండలంలో 10 రెవెన్యూ గ్రామాలు కలవు. ఓటరులలో పురుషులు 19,073, స్త్రీలు 17.609, పోలింగ్‌బూతులు 53. మహిళలకోటాలో శ్రీమతి సోంపల్లి రమాదేవి (తె దే). చీరాల హైమవతి (కాం)లు పోటీలో ఉన్నారు.

నగరం: నగరం మండలంలో 12 రెవెన్యూగ్రామాలు కలవు. ఓటరులలో పురుషులు 17,251, స్త్రీలు 17,183, పోలింగ్‌బూతులు 48, జనరల్ సీటులో శ్రీ రావి చంద్రశేఖరరావు (తె దే). శ్రీ గెల్లి రాజేశ్వర్ (కాం). శ్రీ విదారపు నాగయ్య (ఇండి)లు పోటీలో ఉన్నారు.

నిడాంపట్టణం: నిడాంపట్టణం మండలంలో 8 రెవెన్యూ గ్రామాలు కలవు. ఓటరులలో పురుషులు 17,073, స్త్రీలు 17,116. పోలింగ్‌బూతులు 48. ఈ వెనుకబడిన స్థానంలో శ్రీ పంతాని మురళీధరరావు (తె దే). శ్రీ మోపిదేవి వెంకటరమణారావు(కాం). శ్రీ కొల్లాటి సత్యనారాయణ, యు. సి. సి. ఆర్. (ఎం ఎల్) పోటీలో ఉన్నారు. (క)

జంగారెడ్డిగూడెం స్టేట్‌బ్యాంక్ స్థాయి పెంచాలి

జంగారెడ్డిగూడెం, మార్చి 2: జంగారెడ్డిగూడెంలోని స్టేట్‌బ్యాంకు స్థాయిని పెంచాలని, ఖాతాదారులకు వెంటనే నగదుయిచ్చే సౌకర్యం ఏర్పాటుచేయాలని మంగళవారం ఇక్కడ స్టేట్‌బ్యాంక్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఖాతాదారుల సమావేశంలో పలువురు కోరారు.

బ్యాంకు సిబ్బందికీ, ఖాతాదారులకు మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకే ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేయబడిందని బ్యాంకు మేనేజర్ శ్రీ రామారెడ్డి అన్నాడు.

ఖాతాదారుల తరపున శ్రీయుతులు చుక్కా బంగారురెడ్డి, దారా వెంకటేశ్వరరావు, కె. కాళేశ్వరరావు, తర్పురావు రామకృష్ణ, ఈతాళ వ్యవసాయ అధికారి శ్రీ లక్ష్మణరావు ప్రసంగించారు.

సభకు శ్రీ రామారెడ్డి అధ్యక్షత వహించగా, శ్రీ కె. పుల్లేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ ఎం. సి. శేఖర్ బాబు వందన సమర్పణ చేశారు. (క)



ముఖ్యమంత్రి వ్యానుపై రాళ్ళు

హనుమాన్‌జంక్షన్, మార్చి 2: ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హనుమాన్ జంక్షన్‌కు వస్తుండగా ఇ.ఎ.కి సమీపాన సంగల్లపల్లి వద్ద ఆయన వ్యానుపై రాళ్ళు వేయబడ్డాయి. వ్యానును వేగంగా తోలించుకుని ఆయన హనుమాన్‌జంక్షన్ చేరారు. రాత్రి బహిరంగసభ జరిగింది.

రంగం సిద్ధం కాకుండానే విశాఖ ఎన్నికలు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 2: గత కొద్ది రోజులుగా విశాఖ మ్యునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలకి సంబంధించి అనేక వివాదాలు, తర్కాలు చెలరేగి వున్నాయి. ముఖ్యంగా వివాదంలో వున్న 26 గ్రామాల్ని కార్పొరేషన్ పరిధిలోకి తెస్తారా లేదా అనే సందేహం అలాగే నిలిచివుంది. ఈ గ్రామాలు మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో పాల్గొనడం లేదని తేలిపోగానే ఈ గ్రామాలు కార్పొరేషన్ ఎన్నికలలో పాల్గొనడం తథ్యం అని అంతా భావించారు. కాని ఈ 26 గ్రామాల్ని కార్పొరేషన్ పరిధిలోకి తేకుండానే కార్పొరేషన్ ఎన్నికలతేదీలు ప్రభుత్వం ప్రకటించడం అందరినీ చకితుల్ని చేసింది. ఈ విషయం న్యాయ సంబంధమయిన వివాదంగా పరిణమించవచ్చని జిల్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ అభిప్రాయపడ్డాడు.

ఓటర్లకి ఫొటోలు తీసే కార్యక్రమం మాత్రం ఇప్పటివరకూ పూర్తిఅవలేదు. గత రెండు నెలలుగా ఫొటో తీయించుకోవడానికి ఆఖరి తేదీ అంటూ నిర్ణయించడం, దాన్ని మళ్ళీమళ్ళీ పొడిగిస్తూ రావడం జరిగింది. మొత్తానికి ఈ గడువు ఎన్నికల ప్రకటనరోజే పూర్తి అయిందని, ఇక ఫొటోలతీసే ప్రసక్తిలేదని అధికారులు అంటున్నారు. అయితే, ఇంకా 20శాతం వరకూ ఫొటోలుతీయని ఓటర్లు వున్నారని పిర్యాదులు వున్నాయి. రాజ్యాంగరీత్యా ఫొటోలు లేనివారికి బ్యాలట్ పేపర్లు ఈయం అనడం చెల్లుతుందా అని కొందరు న్యాయశాస్త్ర నిపుణులు సందేహం వెలిబుచ్చడం జరిగింది.

పట్టణంలో అనేకమంది ఓటర్లని నమోదుచేయలేదని బి.జె.పి. నాయకులు శ్రీ పి.వి. చలపతిరావు, శ్రీ వెంపరాల రామకృష్ణారావు, కాంగ్రెస్ నాయకుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ పిర్యాదులు చేశారు. కొన్ని ప్రాంతాలలో కొన్ని వీధులే ఎన్యూలేషన్ చేయకుండా వదిలివేయబడ్డాయని వాళ్ళు పిర్యాదు చేశారు.

ఓటర్ల ఐడెంటాలు అన్నీ వట్టి తప్పుల తడకలు అని, అవి సరిచేయలేదని, బ్యాలట్ పేపర్లు ఇచ్చే సమయంలో ఇది వివాదంలో పడే అవకాశం వుందని, మాజీ మేయర్ శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి కూడా పిర్యాదు చేశారు. ఎన్నికలతేదీలు ప్రకటించడంవలన ఓటర్ల ఐడెంటాలలో తప్పులు సవరించే అవకాశం కూడా పోయింది.

ఇక రిజర్వేషన్‌ల గొడవ మరీ ఎక్కువగా వుంది. శ్రీ ఎన్.టి. రామారావు ఏకపక్షంగా నిర్ణయించిన సీట్ల కేటాయింపు (రిజర్వేషన్)లకి రాజ్యాంగ పరమయిన దన్ను వుందా అని న్యాయ శాస్త్రవేత్తలు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ న్యాయశాస్త్ర నిపుణుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రిటైర్డు న్యాయశాస్త్ర ఆచార్యుడు అయిన శ్రీ డి.గోపాలకృష్ణశాస్త్రి "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ, పురపాలక సంస్థలలోనూ, మండల ప్రజా పరిషత్‌లలోనూ శ్రీ రామారావు ఏర్పాటుచేసిన రిజర్వేషన్‌లకి రాజ్యాంగ పరమైనదన్ను లేదని, ఇది కేవలం "మోటోవు" నిర్ణయం అని అన్నారు.

రాజ్యాంగ పరిధిమీద అలా వుంచి, ఈ రిజర్వేషన్‌లు ఏ లెక్కల్ని ఆధారం చేసుకొని చేశారో అనకి అర్థం అవడం లేదని బి.జె.పి. మేయర్ అభ్యర్థి శ్రీ పి. వి. చలపతిరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జనాభా లెక్కల ప్రకారం 80 శాతం బి.సి.లు కలిగివున్న స్థానాలు జనరల్ స్థానాలుగానూ, 40శాతం బి.సి.లు కలిగివున్న స్థానాలు బి.సి.ల రిజర్వు స్థానాలుగానూ ప్రకటించారని శ్రీ చలపతిరావు తెలియచేస్తూ, దీనికి కొన్ని ఉదాహరణలు కూడా అందచేశారు. మొత్తానికి అనేక వాదోపవాదాలమధ్య విశాఖ మ్యునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్నాయి.

సత్యనారాయణకి సన్మానం

ఖరంపురం, మార్చి 2: సుప్రసిద్ధ కవి, పండితులు, శిల్పము జ్యోతిషాస్త్ర నిపుణులు శ్రీ దేవు సత్యనారాయణకవికి స్థానిక కళా సాంస్కృతిక సంస్థలు, కవులు, పండితులు శ్రీ సత్యనారాయణ స్వామి అంయి మండపంలో ఘనంగా సన్మానించారు. శ్రీ సత్యనారాయణకవిని పూలగింపి సభాస్థలికి రోడ్డ్యానిపద్యాన.

ఉభయ భాషాప్రవీణ-సాహిత్య విద్యాప్రవీణ, కళింగోట కళాకారుడు మాడేలెటుగు విభాగాధిపతి శ్రీ విశ్వనాథరవరహోన్నృసింహశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు, నిఖిల ఉత్కళ స్వర్ణకార సంఘాధ్యక్షులు శ్రీ కొత్తలంక లక్ష్మణాచార్యులు స్వాగతం పలికారు. కళాకారులు, రచయిత శ్రీ దర్భపురి కృష్ణమూర్తి భాగవతార్ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ విశ్వనాథ వరహోన్నృసింహశాస్త్రి, శ్రీ దేవు సత్యనారాయణకి పుష్పగుచ్ఛం కంకణం చేతికిచ్చి సత్కరించారు. శ్రీ కొత్తలంక లక్ష్మణాచార్యులు కవికి పట్టుశాలువాలను కప్పి సన్మానించారు. శ్రీ దేవు సత్యనారాయణ, శ్రీ వరహా నృసింహశాస్త్రికి పట్టువాటీలో సత్కరించారు. శ్రీ కొత్తలంక లక్ష్మణాచారి, శ్రీ దర్భపురి కృష్ణమూర్తిభాగవతార్‌ని పట్టువాటీలో సన్మానించారు.

కళింగోట కళాకారుల తెలుగు లెక్చరర్ డా॥ పండితారాధ్యుల వీరేశలింగం, సంగీత సాహిత్య విద్వాంసులు శ్రీ బంకుపల్లె లక్ష్మీనరసాత్రి, ఆంధ్ర సంస్కృతీ సమితి సభ్యులు, శ్రీ అర్జి రఘునాథవర్మ సహజకవి శ్రీ గడుగు చంద్రశేఖరరావుఅదారి పద్యకుసుమాలు అర్పించారు.

ఆంధ్ర మహిళా సమాజం తరపున శ్రీమతి గాదె లక్ష్మీనరసమ్మ, ఆంధ్ర భాషాభివర్ధనీ ఉత్కళాంధ్రకళా పరిషత్ సంస్థల తరపున శ్రీ కొరిమెల్లి రాజేశ్వరరావు కవిని సన్మానించారు. పట్టణ స్వర్ణకార సంఘం తరపున శ్రీ కొత్తలంక నరసింహమూర్తి శ్రీ యింజరపు వెంకటేశ్వరరావు అవి సత్యనారాయణను వెయ్యి నూటపదహారార్లతో సత్కరించారు.

శ్రీ జగజ్యోతి నాట్యమండలి తరపున శ్రీ పొన్నాడ కుమారరావు మినీ కవిత వలించి సత్కరించారు. శ్రీ బర్తుల లింగరాజు, శ్రీ బర్తుల వెంకటేశం ప్రభృతులు శ్రీ దేవు మనవళ్ళు, సాహితీసేవలను గుర్తించి కానియాడి సత్కరించారు.

స్థానికంగా వుండే శ్రీమత్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిపూజా కమిటీ, మరికొన్ని కళాసాంస్కృతిక సంస్థలు-పలువురు కళాభిమానులు నూతన వస్త్రాలు-కట్నాలు కానుకలు కవికిచ్చి సన్మానించారు.

శ్రీ దేవు సత్యనారాయణ కవిప్రాసిన సన్మాన సమాధాన పద్యాలు శ్రీ గడుగు చంద్రశేఖరరావారి చదివారు. శ్రీ దేవు వారు కవి పండిత కళాకారులను సముచితరీతి సత్కరించారు. శ్రీ సత్యనారాయణస్వామి అలయ అర్చక స్వామి వారికి పట్టువాటీలో సన్మానించారు కవి గారు. శ్రీ దర్భపురి కృష్ణమూర్తి ధన్యవాద సమర్పణ చేశారు.

అక్రమ వీడియో పట్టివేత

ఇంకొల్లు, మార్చి 2: నాగులుప్పలపాడు పరిధిలోని పాసంగంపాడులో అక్రమ వీడియోలో "దొంగోడొచ్చాడు" ప్రదర్శించుచుండగా నాగులుప్పలపాడు పోలీసు స్టేషనుకు సమాచారము అందిన వెంటనే యస్. ఐ. తన సిబ్బందితో వీడియోను స్వాధీనపరచుకున్నారనియు పోతవరంకు చెందిన వీడియో యజమాని, పరారయినట్లు ప్రకాశంజిల్లా డూటీ ఎగ్జిబ్యూటర్ల సంఘం అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వర్లు తెలియజేశారు. (క)

8న సినీ ప్రేక్షకుల బహుమతి ప్రదానోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ సినీ గోయర్స్ అసోసియేషన్ 16వ వార్షిక చలనచిత్ర బహుమతి ప్రదానోత్సవం ఈ నెల 8వ తేదీన ఎన్టిఆర్ స్టేడియంలో జరుగనుంది.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ సి. నారాయణరెడ్డి ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. సెన్సార్ బోర్డు సభ్యురాలు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ శోభన్‌బాబు సినీ జీవిత రజతోత్సవ సందర్భంగా రోలింగ్ షీల్డును దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు అందచేస్తారు.

శ్రీ శోభన్‌బాబుకు శ్రీ జగ్గయ్య సన్మాన పత్రం సమర్పిస్తారు. సినీ రంగంలో 25 ఏళ్ళు పూర్తి చేసిన శ్రీ శోభన్‌బాబుకు మెమెంటోను బహూకరించవలసిందిగా కన్నడ నటుడు శ్రీ రాజ్‌కుమార్‌ను కోరినట్లు సినీ గోయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శివన్ తెలిపాడు.

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

టేబుల్ టెన్నిస్ ప్రపంచ విజేత చైనా

న్యూఢిల్లీ, మార్చి 2: "నేను గెలిచి వీరాలని శపథం చేశాను. గెలిచాను" అని 39వ ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పురుషుల సింగిల్స్‌లో గెలిచిన చైనా క్రీడాకారుడు జియాంగ్ జియాలియాంగ్ కంటినిండా ఆనంద బాష్పాలు నింపుకుని అన్నాడు.

1986లో సియోల్ ఆసియా క్రీడలలో సెమి ఫైనల్స్‌లో దక్షిణకొరియాకు చెందిన యూనాడుకుటి చేతిలో జియాంగ్ పరాజయం పొందిన తరువాత ఉన్నత స్థానాన్ని తిరిగి సంపాదించాలని నిశ్చయించుకున్నాడు. "నా వాగ్దానాన్ని నిలబెట్టుకున్నందుకు నాకు చాల సంతోషంగా ఉంది" అన్నాడు.

సోఫాన్ బెర్గులో 1985లో సంపాదించిన ప్రథమ స్థానాన్ని ఎలాగయినా నిలబెట్టుకోవాలన్న ఒత్తిడిలో నేను ఉన్నాను. మొదటిగేమ్‌పోగొట్టుకున్నాను. రెండవ గేమ్ గెల్చుకున్న తరువాతనాలో విశ్వాసం కన్పించింది, మూడవ గేమ్ తరువాత 2-1 స్కోరు వచ్చాక పైటిల్‌ను దక్కించుకో గలననే ధీమా ఏర్పడింది అని జియాంగ్ అన్నాడు.

39వ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ ఏడు ఫైటిల్స్‌లోను 6ఫైటిల్స్ గెలుచుకున్న చైనా సామర్థ్యాన్ని గూర్చి ఉన్నత స్థాయిలో నిలబెట్టుకుంటున్నశీలత అందరినోటా ఎక్కువగా అదివారం వినిపించిన మాటలు.

జియాంగ్ 14-21, 21-18, 21-11, 24-22 స్కోరులో గెలుపొందాడు.

హెచ్ కిని 21-17, 21-19, 21-18 స్కోరులో గెలుపొందాడు.

పురుషుల డబుల్స్‌లో చైనా యంగోస్లావియాపై 21-17, 12-21 22-20 స్కోరులో గెలుపొందారు.

39వ ప్రపంచ టేబుల్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్. పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ప్రపంచ ఛాంపియన్ చైనాకు చెందిన జియాంగ్ జియాలియాంగ్ స్వీడన్‌కు చెందిన జాన్‌వాల్ వాల్టెనేసు ఓడించి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

మహిళల సింగిల్స్ ఫైనల్‌లో చైనాకు చెందిన హెజిహిరి దక్షిణ కొరియాకు చెందిన యాంగ్ యాంగ్‌ను ఓడించి విజయాన్ని సాధించింది.

పురుషులడబుల్స్ ఫైనల్స్‌లో చైనాకు చెందిన చెన్‌లాంగ్‌కన్, వైక్సిన్‌గ్లు యాంగ్, యుగోస్లేవియాకు చెందిన జివిజలుపుమెస్కు, జోరన్‌ప్రిమోరాక్‌లను ఓడించి విజయాన్ని సాధించారు.

జియాంగ్‌జియాలి యాంగ్ రెండవదపా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను సాధించారు.

రెండుసార్లు ప్రపంచఛాంపియన్ సాధించినవారిలో ప్రపంచ మొత్తం మీద ఈయన రెండవ వారు. గతంలో రెండు సార్లు గెలుచుకున్న వారిలో చెకోస్లోవేకియాకు చెందిన చివన, ఇంగ్లండుకు చెందిన జె.హెచ్, జపాన్‌కు చెందిన సి. ఒగిమురా, టి. తనకా ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన భూముల సేకరణ సంబంధించి భూసేకరణ చట్టం 4 (1) సెక్షన్ క్రింద నోటిఫికేషన్

జి.ఓ.ఆర్.టి. నెం. 881. తేది, 18-10-1985

కృష్ణా జిల్లా, గన్నవరం తాలూకా, చిక్కవరం గ్రామంలోని ఈ దిగువ సూచించిన షెడ్యూలు దాపల భూములను ప్రజోపయోగమునకై చిక్కవరం సబ్‌మైనర్ కి.మీ5/702నుండి6/265 వరకు కాలువను గని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దానిని నాగార్జున సాగర్ ప్రాజెక్టు (భూసేకరణ) చట్టం XXXII1956 ద్వారా పరిచయం చేసిన 1894 భూసేకరణ చట్టం సెక్షన్ 4 (1) నిబంధనం వనుసరించి ఇందున సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీ చేయబడినది.

ప్రత్యేక ఉప కలెక్టరు, భూసేకరణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎల్. ఏ. యూనిట్, జగ్గయ్యపేట గారికి హాని నీయ్యందికి, వారి పనివారందు ఈ భూములు సేకరణకై చెక్కు 4 (2) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారిచే అధికారమివ్వబడినది.

ఈ భూములు (సాగులేదాంబడు) అత్యవసరముగా ప్రజోపయోగము కావలసినందున సెక్షను17యొక్క సబ్‌సెక్షన్ 4(1)ననుసరించి సెక్షను5-ఎ క్రింద క్రింద షెడ్యూలునందుగల భూములు సేకరణకు పర్తింపబడవని ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

గ్రామం: చిక్కవరం తాలూకా: గన్నవరం జిల్లా: కృష్ణ

రోడ్: చిక్కవరం సబ్-మైనర్ త్రవ్వకం-కి.మీ 5-702 నుండి 6.265

వివరణ	సర్వే నెం.	పట్టాదారు/అనుభవదారు పేరు	విస్తీర్ణం	సాగు లేదా పొడి భూమి
ప్రభుత్వ	220-1pt	ఏనమాదల నాగయ్య	0.02	సాగు
పెట్ట	.. 2..	పుక్కపాటి రామయ్య	0.04	భూమి
..	.. 3..	ఎనమాదల కృష్ణయ్య	0.02	..
..	.. 4..	.. లక్ష్మయ్య	0.05	..
..	234-భాగం	.. లక్ష్మయ్య గొల్లపల్లి దేవయ్య వగైరా	0.88	..
..	236 ..	నల్లాడు సుబ్బారావు	0.05	..
..	.. 2..	.. .. తండ్రి వీరభద్రయ్య	0.05	..
..	.. 3..	మన్న అంజయ్య	0.02	..
..	.. 4..	డిటో	0.05	..
..	.. 5..	అలూపు చంద్రయ్య	0.05	..
..	.. 6..	కోట్ల వెంకటసుబ్బయ్య	0.05	..
..	.. 7..	చింతాని నన్నయ్య	0.05	..
..	.. 8..	.. అంజయ్య	0.02	..
..	.. 9..	.. కట్టయ్య	0.03	..
..	2 8 1..	ముక్కల వెంకట సుబ్బయ్య	0.10	..
..	.. 2..	గూడవల్లి సీతారామయ్య	0.15	..
..	.. 3..	దొంగ పిచ్చయ్యరామయ్య	0.10	..
..	.. 4..	డిటో	0.15	..
..	306 1..	కొల్లా సోమయ్య	0.02	..
..	.. 2..	దోస్సంగద్ద రాఘవులు	0.01	..
..	.. 3..	.. లక్ష్మయ్య	0.03	..
..	.. 4..	.. రాఘవులు	0.04	..
		మొత్తం ఎకరాలు	1.98	..

[సం] బి. శ్రీధరరావు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,
ఎల్.జగ్గయ్యపేటయూ ఏ యూనిట్

తెలుగు దినపత్రిక : Ro. No. 720/Adl/C2/87

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

No. EE (DW)/DLB/AOB/T/63/Dt. 19-2-1987

టెండరు నోటీసు

పోర్టు ప్రాంతములో విశాఖపట్నం డాక్ లేబరు బోర్డుకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు భవనము నిర్మాణమునకు అనుభవం గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు మ 2.00 గంటలవరకు కోరబడుచున్నవి.

1. అంచనా విలువ : రు 83 06 లక్షలు(సుమారుగా)
2. దరావరు సొమ్ము డిపాజిట్ : రు. 20.000/-
3. టెండరు వేయడానికి అర్హత గలవని స్వీకరించు ఆఖరు తేది : 25-3-87
4. టెండరు పేపర్లు జారీచేయు ఆఖరు తేది : 15-4-87
5. టెండరు తెరచు తేది, సమయం : 24-4-87 మ 2-05 తర్వాత
6. అర్హత : పోర్టు ట్రస్టులో క్లాస్ I/క్లాస్ II కంట్రాక్టర్లుగా నమోదైనవారు మరియు ఇటువంటి పనులనిర్వహణ నిర్మాణములో అనుభవంగలవారు.
7. టెండరు పేపర్ల వెల : రు 200/-
8. పోస్టుద్వారా టెండరుపేపర్ల వెల : రు 200/-+రు. 10/-
9. చెల్లింపు పద్ధతి : Remittance to FA & CAO, VPT (Allocation 385) | Either by Cash or D D (Cheque and P. O can not be accepted)

టెండరు ఫారములు జారీ కొరకు ఒరిజినల్ క్యాష్ రసీదు/డిమాండు డ్రాఫ్టును దాఖలు పరచవలెను.

టెండరర్లు యిటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు యిటువంటి పనులలో పూర్వపు అనుభవం సర్టిఫికేట్‌ను పరిశీలన నిమిత్తం దరఖాస్తులో దాటు దాఖలు పరచవలెను.

టెండరర్లు దరావరు సొమ్ము నగదు రసీదు/డిమాండు డ్రాఫ్టును విడిగా ఒక కవరులో ఇరపరచవలెను. సీల్డుకవరుపైభాగమున ఆ విషయమును స్పష్టముగా వ్రాయవలెను.

చీఫ్ ఇంజనీరువారి నిర్ణయానుసారం టెండరుపేపర్లు జారీచేయబడును.

(సం.) పి. యస్. రావు,
చీఫ్ ఇంజనీరు,
విశాఖపట్నం పోర్టు ట్రస్టు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మెమో నెం. 2016 / ఎల్. ఏ. ఆర్. 1/86-1
తేది 10-10-86

1894 భూసేకరణ చట్టంలోని సెక్షన్ 6 క్రింద ప్రకటన

కృష్ణా జిల్లా, గన్నవరం రెవెన్యూడివిజనుం, చిక్కవరం గ్రామ పరిహద్దులోని దిగువ షెడ్యూలు తెల్పివున్న 1.98 సెంట్ల విస్తీర్ణము అంతకు తర్వాత లేదా ఎక్కువగాని గల భూమి చిక్కవరం సబ్‌మైనర్‌పు కి మీ 5-702 నుండి కి మీ. 6-265 వరకు త్రవ్వకంవకు గాను ప్రజోపయోగమునకు అవసరమైవున్నదని భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్‌క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటించుచున్నది. మరియు చట్టము క్రింద కలెక్టరు నిధులను నిర్ణయించుటకుగాను అదే చట్టంలోని సెక్షన్ 3 మరియు 7 క్రింద ప్రత్యేక ఉప కలెక్టరు, భూసేకరణ విభాగము, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఎల్. ఏ యూనిట్, జగ్గయ్యపేట నియమించబడినారు మరియు సదరు భూమును స్వాధీనపరచుకోవలసిందిగా ఇచ్చిన ఉత్తర్వులు ఇప్పటికైనవి చట్టంలోని సెక్షన్ 9/1/లో తెలియపరచిన విధముగా ఈ నోటీసు ప్రచురించబడిన తేది లగాయతు 15 రోజుల కాలము ముగిసిన మీదట అట్టి భూమును స్వాధీనపరచుకోవచ్చునని చట్టములోని 17వ సెక్షన్‌యొక్క సబ్ సెక్షన్ 1/2 క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రకటించుచున్నారు ఈ భూమిని తాలూకు ప్లాను ప్రత్యేక ఉపకలెక్టరు ఎల్.ఎ యూనిట్, జగ్గయ్యపేట, భూసేకరణవారి కార్యాలయంలో ఉంచబడినది దీనిని కార్యాలయ పని వేళలో ఎవరైనా చూచుకొనవచ్చును.

షెడ్యూలు

గ్రామం: చెక్కవరం తాలూకా: గన్నవరం జిల్లా: కృష్ణ

రోడ్: చిక్కవరం సబ్-మైనర్ త్రవ్వకం-కి.మీ 5-702 నుండి 6.265

వివరణ	సర్వే నెం.	పట్టాదారు/అనుభవదారు పేరు	విస్తీర్ణం	సాగు లేదా పొడి భూమి
ప్రభుత్వ	220-1pt	ఎనమాదల నాగయ్య	0.02	సాగు
పెట్ట	.. 2..	పుక్కపాటి రామయ్య	0.04	భూమి
..	.. 3..	ఎనమాదల కృష్ణయ్య	0.02	..
..	.. 4..	.. లక్ష్మయ్య	0.05	..
..	234-భాగం	.. లక్ష్మయ్య గొల్లపల్లి దేవయ్య వగైరా	0.88	..
..	236 ..	నల్లాడు సుబ్బారావు	0.05	..
..	.. 2..	.. .. తండ్రి వీరభద్రయ్య	0.05	..
..	.. 3..	మన్న అంజయ్య	0.02	..
..	.. 4..	డిటో	0.05	..
..	.. 5..	అలూపు చంద్రయ్య	0.05	..
..	.. 6..	కోట్ల వెంకటసుబ్బయ్య	0.05	..
..	.. 7..	చింతాని నన్నయ్య	0.05	..
..	.. 8..	.. అంజయ్య	0.02	..
..	.. 9..	.. కట్టయ్య	0.03	..
..	2 8 1..	ముక్కల వెంకట సుబ్బయ్య	0.10	..
..	.. 2..	గూడవల్లి సీతారామయ్య	0.15	..
..	.. 3..	దొంగ పిచ్చయ్యరామయ్య	0.10	..
..	.. 4..	డిటో	0.15	..
..	306 1..	కొల్లా సోమయ్య	0.02	..
..	.. 2.	దోస్సంగద్ద రాఘవులు	0.01	..
..	.. 3..	.. లక్ష్మయ్య	0.03	..
..	.. 4..	.. రాఘవులు	0.04	..
		మొత్తం ఎకరాలు	1.98	..

[సం] బి. శ్రీధరరావు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,
ఎల్.జగ్గయ్యపేటయూ ఏ యూనిట్

తెలుగు దినపత్రిక . Ro. No. 720/Adl/C2/87

ద్రవ్యోల్బణం నిరోధించే బడ్జెట్

న్యూఢిల్లీ, మార్చి 2: బడ్జెట్ "ద్రవ్యోల్బణ నిరోధకమైనదనీ, ప్రభుత్వం అదివారం స్పష్టీకరించింది. పన్నుల మినహాయింపు నిమిత్తం ఆదరించిన పద్ధతి, వివిధ పద్దులపై ధరల తగ్గుదలలు వారి రీజనంలోనే వ్యాపిస్తాయని వ్యాఖ్యానించింది.

1987-88 బడ్జెట్‌లోని ముఖ్యాంశాలపై అర్థిక కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటరామన్, బ్యాంకింగ్ వ్యవహారాల కార్యదర్శి డా॥ రమేష్ చంద్ర పత్రికలవారికి వెల్లడి చేస్తూ, బడ్జెటులో రు. 5633 కోట్లతో నిర్మించిన పెరగనందా అదుపుచేయబడుతుందని అన్నారు. శనివారం వేయబడిన బడ్జెటు ఆధారంగా ఆయన ఆరోపణలను ప్రస్తావించారు.

విత్తలు, వినియోగంలో కూడిన వినియోగ ఉత్పన్నమయ్యాయి, సరైన విధానాలు వచ్చాయి. ద్రవ్యోల్బణరేటు పెరగకుండా అదుపుచేయడం జరుగుతుందని వివరించారు.

బడ్జెట్‌లోని ప్రధానాంశం అంతా ద్రవ్యోల్బణ వ్యతిరేకమేనని, గుణాత్మకమైన మార్పులో గుణాత్మకమైన ప్రభావం చూపగలదని, శ్రీ వెంకటరామన్ అన్నారు.

ద్రవ్యోల్బణం గురించిన అంతా విషయం ఆయనకు వెన్నుపూసకి నిరాకరిస్తూ, ద్రవ్యోల్బణం సాధ్యమైనంత తక్కువగా వుండేట్లు ప్రయత్నం జరుగుతుందని చెప్పారు.

ధరల అదుపునకు కొత్త బడ్జెట్ దోహదం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ మార్చి 2: 1987-88 కేంద్ర బడ్జెట్ ధరల పెరుగుదలను అరికట్టగలదని ఆశిస్తున్నామని కేంద్ర అర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు చెప్పారు.

ఈ బడ్జెట్ వల్ల లోటు కూడా పెరగదని, ఈ విషయంలో అనుమానం లేదని కూడా వారు నొక్కి చెప్పారు.

సామాన్య ప్రజలు వాడే వస్తువుల పోలికి ఈ బడ్జెట్ నెట్టలేదని ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి బడ్జెట్ తోడ్పడగలదని వారు అన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి అప్పులకోసం భారత ప్రభుత్వం వెళ్ళే ఆలోచనలో కూడా లేదన్నారు.

సత్తెనపల్లి మునిసిపల్ ఎన్నికలకు అభ్యర్థుల యత్నం

సత్తెనపల్లి, మార్చి 2: సత్తెనపల్లి మునిసిపాలిటీ చైర్మన్ పదవికిగా మునిసిపల్ కాంగ్రెసు సంఘంకు 18 దరఖాస్తులు వచ్చాయి. అందులో నాలుగు దరఖాస్తులు యువజన కాంగ్రెసు సభ్యులకు చెందినవి. కాని ఇంతవరకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరో తెలియలేదు. కౌన్సిలర్ పదవులకుగాను అన్ని పార్టీల వారు ఎవరికి వారే పోటీచేస్తారని తెలుస్తున్నది. చైర్మన్ పదవికి టీడీపీ జరగవచ్చు.

మద్రాసు మార్కెట్

మద్రాసు, మార్చి 2: గత వారం మార్కెట్ ధరలు యీ విధంగా ఉన్నాయి:—

బియ్యం, నెల్లూరు (క్వింటాల్)-	రూ. 430-440
నెల్లూరు (కొత్తవి)	340
ఆంధ్రమసూరి(పాతవి)	రూ. 470-475
ఆంధ్రమసూరి కొత్త	రు 360-400
బి. ఆర్. 20.-	రు. 380-385
స్వర్ణ (పాతవి)	రూ. 370-390
స్వర్ణ (కొత్తవి)	రు. 335
ఢిల్లీ బి. ఆర్.8-	320
నూకలు (కొత్తవి)	రు. 200-230
చిల్లర(కె. జి.)	రూ. 4-80 5-30
ఉప్పుడు బియ్యం (క్వింటాల్)	
బి. ఆర్. 8	రూ. 335
స్వర్ణ	రూ. 330-340
పట్టాణ	రూ. 340-345
హంస.	370
నూకలు	రూ. 250-260
చిల్లర కె.జి.	రూ. 3.70-5.00
ముతక ధాన్యాలు	
సజ్జ క్విం	రూ. 205
జొన్న క్విం	రూ. 170-190
రాగి క్విం	రూ. 208
శనగలు	రూ. 400-410
శనగపప్పు	రూ. 430-450
చిల్లరధర కిలో	రూ. 4.80
బఠాని	రూ. 450-470
కందులు క్విం.	రూ. 560-630
కందిపప్పు	రూ. 760-940
చిల్లరధర కె.జి.	రూ. 8.20-9.80
మినుము	రూ. 460
మినపప్పు	రూ. 600-685
చిల్లరధర కిలో	రూ. 7.30
పెసలు	రూ. 500-510
పెసరపప్పు క్విం	రూ. 650-670
చిల్లర కేజి.	రూ.6.80-7.00
మిరప (రాంనాడ్) క్విం	850-950
కొత్తవి	రూ. 900-1000
పారి	950-975
గుంటూరు (కొత్తవి)	700-800
నాగపూడు	675-700
చిల్లరధర(కె.జి.)	రూ.8.50-11.00
ధనియాలు:	
గుంటకల్లు(కొత్తవి)	రూ.1400-1500
కింగ్స్	రూ. 1400
రాజస్థాన్ గ్రీన్	1550-1600
చిల్లర ధర కె. జి.	18.00-20.00
వెల్లుల్లి క్విం. పెద్దవి	రూ. 1050
మధ్యరకం	రూ. 1000
చిల్లరధర కిలో	రూ. 14.00-16.00
చింతపండు క్విం.	
1985 ప్రత్యేకశ్రేష్ఠం	650-700
మొదటిరకం	రూ. 550-575
రెండవ రకం	500-530
నాసిరకం	300-400
1986(ప్రత్యేకరకం)	1050-1100
మొదటి రకం	950-1000
రెండవ రకం	900-925
1987	900-950
రెండవ రకం	800-850
చిల్లరధర కె. జి.	రూ. 9.00-14.00
బెల్లం క్విం.	
(ప్రత్యేక శ్రేష్ఠం)	రూ. 400-410
మొదటి రకం	రూ. 380-390
రెండవ రకం	రూ. 360-370
చిల్లరధర కె.జి.	రూ. 4.00-5.00
గోధుమ రవ్వ మరియు పిండి క్విం.	
మొదటి రకం	రూ. 390-400
రెండవ రకం	రూ. 380-385
నువ్వుల క్విం	
కొత్తవి	రూ. 800-825
చిల్లరధర కిలో	రూ. 12.00
పసుపు	
సేలం	రూ. 1000
ఈరోడ్	రూ. 875
చిల్లరధర కె.జి.	రూ. 14.00-15.00

పాపులర్ షూ మార్టు
గ్రూపు సంస్థల మనవి

మేము అనుసరిస్తున్న విధానంలో భాగంగానే మా కష్టమర్సుకు నాణ్యమైన జోళ్లను వీలైనంత మదింపు ధరలలో అందించడమే మా ఆశయం. మా అభివృద్ధికి కారకులు కష్టమర్సు కనుక వారి పట్ల సదా కృతాజ్ఞతాభావంతో వుండాలన్న లక్ష్యంతో ఈ పద్ధతి అనుసరిస్తున్న మా గ్రూపు సంస్థలు ఈక్రిందివిమాత్రమేనని గమనించగలరు

నమస్కారములతో - మీ అభిమానాన్ని సదా కాంక్షించే
పాపులర్ షూ మార్టు - పీపుల్సు షూ కంపెని
ఫ్రెండ్స్ షూ కంపెని - ప్రాఫిటబుల్ ఫుట్‌వేర్

ఆంధ్రసచిత్రవారపత్రిక
6 - 12 మార్చి '87 సంచిక

ముఖచిత్రం : నటి సుమలత

కథలు :
దాహం ! దాహం !
పండెం
రాతిముక్క
మనయ్య మరణం

సీరియల్స్ :
ప్రతిస్పందన
(కొత్త సీరియల్ ప్రారంభం)
ఒడిలో చెలిమోహనరాగం
ఆశయం
ఆరోహణ

వ్యాసాలు, శీర్షికలు :
పరభద్రుని ఒడిన పూలు, చిన్నారి బాలల టీనాథలు, భాగవతము సమాధానాలు, ప్రపంచ బ్యాంకింగ్ వైభవం మరిన.

త్వరలో ప్రారంభం!
కొత్త సీరియల్ నవల
రాగలత
రచన
ఘండికోట బ్రహ్మజీరావు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003. Vijayawada Acting Editor : S. Venkateswara Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667

చిత్రసమీక్ష

మండలాధీశుడు

"వేషధారులతో ప్రజలని మోసపుచ్చి గద్దెనెక్కి హిట్లర్, ముస్సోలినీల అడుగుజాడలలో నిరంకుశ, ఏకపక్షాధిపత్య పాలన సాగించే నియంతలు భస్మాసురుడులా తమ పతనం తామేకొనితెచ్చుకునే రోజు రాకమానదు" అని సూపర్ స్టార్ కృష్ణ సూపర్ తారి పలుకులలో చిత్రం ప్రారంభం కావడం విశేషం.

ఈ భూమండలంలో లేని త్రిభంగ మండలాన్ని సృష్టించి, ఇందులోని పాత్రలు ఎవరినీ ఉద్దేశించినవి కావని పేర్కొంటూనే రానున్న మండల ఎన్నికలని దృష్టిలో పెట్టుకుని తెలుగు ఓటరు మహాశయులకి ఏదో రాజకీయ రహస్యం తెలియ చెప్పాలనే ధ్యేయంతో వర్మ పిక్చర్స్‌వారు "మండలాధీశుడు"ని వదలినట్లు కనిపిస్తోంది.

కేవలం రాజకీయాలనే కథగా మలచి, అడకోట్ల అంధులకి రాజకీయంగా పరిచయమున్న పాత్రలనే పాత్రధారులుగా చేసి, అతి తక్కువ సమయంలో (18 రోజుల్లో) మండలాధీశుడుని రూపొందించి విజయం సాధించిన ఘనత కథకుడుగా, దర్శకుడుగా ప్రభాకరరెడ్డికి దక్కుతుంది.

చిత్రానికి "కోట"లా నిలిచాడు కోటశ్రీనివాసరావు. తన నటనా చాతుర్యంతో ఇటు ప్రేక్షకుల నుండి ఎంత మెప్పు పొందాడో, అటు నిర్మాతలకి అంతగానూ లాభాలు గడించి పెడుతున్నాడని చెప్పుకో వచ్చు. మాటలలో, నడతలలో, రూపంలో హావభావప్రదర్శనలో "అహో! ఏమి ఈ నటనా చాతుర్యం!" అనిపించేటట్లు, ఓ మహా నటుడిగా, నాయకుడిగా నటించి తనకి తానే సాటి అనిపించుకున్నాడు.

పౌరాణిక నాటకాలలో వేడ ప్రధ్యాతులు గడించిన వినినారి బూడిద భీమారావు ఉదయభాస్కరుడిని వంటి రాజకీయ నాయకుల సలహామేర రాజకీయాలలో ప్రవేశించి, వేషంమార్చి, వాగ్దానాలవర్షం కురిపించి, మండలాధీశుడుగా గద్దె ఎక్కుతాడు. అమరేంద్ర, భానోదీరావు, పరాశ్వరరావు, అల్లుడు ఇంద్రదాబుల సహకారంలో పాలన ప్రారంభిస్తాడు. ఆస్థాన వేశాపతి సలహా మేర చీర, చెవిపోగు ధరించి, దాలాకుమారిని వివాహమాడి, శవపూజాదికాలు నిర్వహిస్తాడు. అనంతరం రద్దుల పర్వంలో ప్రవేశించి తుదకి తనని తానే రద్దుపరచుకుని, కడకు కృష్ణలో దూకడం మండలాధీశుడి కథాంతం!

ఇందరి పాత్రధారులు వర్మశ్రీ భానుమతి, జమున, ముచ్చెర్ల అరుణ, వై. విజయ, సంగీత, రాజ్యలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, గుమ్మడి, విజయచందర్, హేమచందర్, రావికొండలరావు, త్యాగరాజు, మిక్కిలినేని, పద్మనాభం, ఈశ్వరరావు వగైరా.

సంగీతం రాజ్-కోటి, కెమెరా సత్తిబాబు, పాటలు జాలాది, మాటలు కొండముది శ్రీరామచంద్రమూర్తి.

ఈ "మండలాధీశుడు" నిర్మాత డి. వి.ఎస్. రాజు.

కృష్ణా, గుంటూరుజిల్లాలలో చిత్రాన్ని విడుదల చేసినవారు వసుధాచిత్ర.

— కామవరపు

షేర్ల ధరలు

బొంబాయి, మార్చి 2: బొంబాయి షేర్ మార్కెట్ ధరలు:

ఎ.సి.సి. 218, ఎ. పెయింట్స్ 235, బాడ్‌రేయాన్ 235, బోంబే డయింగ్ 62, బజాజ్ ఆటో 4450, కార్బోరెట్ 360, సెంచరీ 740, పుష్ స్పెషల్ 170, జి.ఎన్.ఎఫ్.సి 50, గుజరాత్ ఫెర్టిలైజర్స్ 154, గ్రాసిమ్ 83, ఎస్కేయు 222-50, ఎస్సార్ షిప్పింగ్ 33, హిండ్ అల్యూమినియం 100, హిండ్ మోటార్ 31, హిండ్ లివర్ 175, ఇండియన్ రేయాన్ 67, డి. కె. సింథసిస్ 75, ఎల్ అండ్ టి 93, మిట్టల్ 70, లుకాడి బరన్ 72-50, నోసిల్ 540, నిర్లాన్ 23, ఫిజర్ 80, ప్రేమ్ ఆటో 25-50, రిలయన్స్ 223, రేమండ్ 77, సింథియా 6-50, స్పిక్ 43-50, సేసాగోవా 40, స్టాండర్డ్ 430, టాటాకెమికల్స్ 77, టెల్కో 610, టాటా ఆయిల్ 98, టాటా పవర్ 280, టిస్కో 1017-50, టాటా టీ 1101, జువారి 76.

రైతులని మోసంచేస్తున్నారు

విజయవాడ, మార్చి 2: రైతులనగా సోదరులు తమ్ముళ్లు, నేనూ రైతునే అంటూ లడగాలం కష్టపడి మనకు అన్నం పెట్టే రైతును ఆదుకోని ప్రభుత్వం ప్రభుత్వమేనాని నినదించక్కర్లేదు బహిరంగసభలో ఉద్రేకభరితమైన ఉపన్యాసాలు చేస్తూవున్నారు. ముఖ్యమంత్రి శ్రీ రామారావు అని పిన్నమిల్లుల సంఘ అధ్యక్షులు శ్రీ సమ్మంగోపాలకృష్ణయ్య పేర్కొన్నారు.

"దేవుడిచ్చిన భూమికి పన్నెందుకు రైతన్నా" అంటూ భూమిశిస్తులు రద్దు చేశారన్నారు. ఇకపన్ను కట్టే పనిలేదని ఆయనకు రైతులు సమ్మోదం. కాని కరణం రుసుములు అప్పటున్నాటగాన పన్నుదుసూలు చేయడం లేదు అప్పుడు రైతులకు మోసం చెసింది. కేవలం భూమి పన్ను మాత్రమే తీసివేశారని నీటిపారుదలా పెన్సులు, వ్రైనేజీ పన్ను వగైరాలు ఇవ్వాలనిందేనన్నారు.

అసలు మోసం ఏమిటంటే పని యకరాలు మెట్టవున్నా రెండున్నర యకరాలు మాగాని వున్నా వారికి ఎప్పటో కాంగ్రెస్ ప్రభుత్వం కూడు పన్ను రద్దుచేసింది. అసలు భూమిపన్ను యకరానికి అరణాల నుండి 3, 4 రూపాయల వరకూ వుంటుంది. ఈ రూపాయి అర్థకారుకు ఏపెద్ద రైతూ రామారావుగారిని ప్రార్థించవుంటుగదా! లక్షలు ఇచ్చుబెట్టి పత్రికలనిండా ప్రకటనలు చేయటం కంటికి మోసమే గదా! పైగా నీటిపారుదలా పన్నులు వగైరాలు రాలు యకరానికి నుమారు వందదాకా పెంచి వసూలు చేస్తున్నారు! పనికి మాలిన రు. 2 కిలో బియ్యం పథకాన్ని వెయ్యికోట్లు ఖర్చుచేసి అనష్టం పూడ్చుకోను యీవిధంగా రైతులపై పన్నులు పెంచారు అని శ్రీ కృష్ణయ్య అరోపించారు.

అంతేగాదు రైతులు తమ ధాన్యాలు దర పున్న చోట అమ్ముకోవచ్చునని ఇండియానంతటినీ ఒకటే యూనిట్‌గా 1986 జనవరిలో అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. కాని శ్రీ రామారావు ఇతర రాష్ట్రాలవాడు మా రాష్ట్రానికి రాకుండా డెంపరరీ పర్మిషన్ యిమ్మని తెచ్చుకొన్నారు. పైగా ఒక జిల్లా నుండి మరో జిల్లాకు కూడా ధాన్యం వగైరాలు స్వేచ్ఛగా రవాణా కానివ్వటం లేదు. అందువల్ల రైతుల వద్దకు ధర రాకుండా వుంది.

రైతులు ఈ విధంగా గత 4 సంవత్సరాల నుండి నాశనం అయిపోయున్నారు. దీనికంతటికీ శ్రీ రామారావు పనికిమాలిన నియ్యం పథకమే. రైతులు గ్రహించడం అవసరం అని శ్రీ గోపాలకృష్ణయ్య పేర్కొన్నారు.

పాతపట్నం మండలంలో అభ్యర్థుల తుది జాబితా 4న విడుదల

శ్రీకాకుళం, మార్చి 2: అంతకు ముందు షెడ్యూలు తెగకు రిజర్వు చేయబడిన పాతపట్నం మండలం యిప్పుడు జనరల్ స్థానం క్రిందకు వచ్చింది. ఈ మండలం ఎన్నికలకు సంబంధించిన నామినేషన్‌లను ఈనెల 2 వరకు స్వీకరిస్తారు. పరిశీలన 3వ తేదీ జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు 4వ తేదీ 3 గంటలవరకు గడువుగా నిర్ణయించారు. అభ్యర్థుల తుది జాబితా 4 సాయంత్రం ప్రకటిస్తారు.

ఎన్నిక 14వ తేదీ జరుగుతుంది. జిల్లా ప్రజాపరిషద్‌కు 11వ తేదీన పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ హెచ్. ఎస్. బ్రహ్మ తెలియజేశారు. (క)

నేడు టీవీలో

హైదరాబాద్

ఉదయం:
7-30 వందే భారతం
7-35 శ్రీనివాస్ యూత్‌ఫుల్ సూపర్
7-45 అతిథితో సంభాషణ
8-05 వార్తలు
9-00 చెరిస్కూల్

మధ్యాహ్నం:
12-45 యు. జి. సి.

సాయంత్రం:
4-00 యు. జి. సి.
6-30 ఎం.ఎస్. గోపాల్ కృష్ణన్ వయోలిన్
6-55 వ్యవసాయదారుల కార్యక్రమం
7-10 వి. కామేశ్, కె. శంకర్ పాట పాటలు
7-20 వయోజన విద్య
7-30 తెలుగులో వార్తలు
7-45 బ్యాడ్మింటన్ (సీరియల్)
8-10 వ్రతికా కార్యక్రమం
8-40 హిందీలో వార్తలు
9-00 జునియాత్
9-30 ఆంగ్ల వార్తలు
9-50 అమీనా మెహతా వచేరి
10-30 నరోజనీ నాయుడుపై దృశ్య మెంటరీ
10-50 హసన్ మియాకా వాట్ పెరి ఫిల్మ్
11-15 ఫ్యామిలీ వార్తలు

మద్రాసు

ఉదయం:
7-00 ఢిల్లీ నుంచి రిలే
11-15 కాన్‌టోన్ కర్యూమెంట్

సాయంత్రం:
4-00 యు.జి.సి. కార్యక్రమం
5-30 కన్నమ్మ పూంగా
5-50 నలవర్యూపుమ్
6-30 వర్మకై కవిర్
7-00 తమిళ వార్తలు
7-03 ముక్కర్
7-30 తమిళ నాటకం
8-40 తమిళ వార్తలు
9-00 ఢిల్లీ నుంచి రిలే

గుంటూరులో ఎన్జీ. ఓ.ల నిరసన

గుంటూరు, మార్చి 2: గత డిసెంబరులో ప్రభుత్వానికి ఉద్యోగుల పోరాటసమితి నాయకులకు మధ్య జరిగిన ఒడంబడిక చరతులను నేటివరకు ప్రభుత్వం అమలు పరచనందుకు నిరసనగా శనివారం వందలాది ఉద్యోగులు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు పట్టణ ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షులు శ్రీ వి. సీతారామశాస్త్రి జిల్లా కార్యదర్శి శ్రీ కె. సంజీవరావు నాయకత్వం వహించారు. సమ్మెకాలంలో బనాయించిన కేసులు ఉపసంహరించాలని సమ్మెకాలంలో పూర్తిజీతం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు సీతారామశాస్త్రి తెలిపారు. (వి)

పోరాటసమితి కన్వీనర్‌గా కాశీవిశ్వనాథం ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: 4.45 లక్షలమంది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పోరాటసమితి అధివారం ఇక్కడ సర్వసభ్య మండలి సమావేశం జరిపి, పోరాట సమితి కన్వీనర్‌గా ఆంధ్రప్రదేశ్ ఎన్. జి.ఓ.ల సంఘం అధ్యక్షులు, శ్రీ జి. యస్. కాశీవిశ్వనాథంను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ టి. చూడ్డచంద్రరావు రాజీనామా చేసిన నేపథ్యంలో పోరాటసమితి కన్వీనర్ పదవికి ఖాళీ ఏర్పడింది.

ఈ నెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తముగా జరిగే ధర్నాకార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సర్వసభ్య మండలి, రమ సభ్యులకు లిఖిత విజ్ఞప్తి చేసింది.

పోరాట సమితికి చెందిన సారధ్య సంఘం సోమవారం ఇక్కడ సమావేశమై ఉద్యోగుల, కార్మికుల న్యాయమైన కోర్కెలపట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి మూలంగా ఏర్పడిన పరిస్థితి సమీక్ష చేసింది.

53 రోజుల సమ్మెకాలాన్ని సెలవుగా పరిగణించాలని సమ్మెకాలంలో జారీచేసిన సస్పెన్షన్ ఉత్తర్వులన్నిటినీ రద్దుచేయాలని డిమాండ్ చేసిన ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని సమ్మెకాలంలో ఉద్యోగులపై మోపిన పోలీసు కేసులన్నీ ఉపసంహరించుకోవాలని, కేంద్రప్రభుత్వ ఉద్యోగులలో సమానంగా కరువు భత్యం మంజూరు చేయాలని, కేంద్ర ప్రభుత్వంలో సమానంగా 23 రోజుల వేతనం బోనస్‌గా చెల్లించాలని పోరాట సమితి డిమాండ్ చేసింది.

ఈ కోర్కెల సాధన కోసం ఈ నెల 6,7 తేదీల్లో ఇక్కడ నివాలయం ముందు నిరాహారదీక్షలు జరపాలని నిర్ణయించారు.

మండల్ ఎన్నికలకు నామినేషన్లు

మండల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్‌లను ఈనెల 2 వరకు స్వీకరిస్తారు. పరిశీలన 3వ తేదీ జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు 4వ తేదీ 3 గంటలవరకు గడువుగా నిర్ణయించారు. అభ్యర్థుల తుది జాబితా 4 సాయంత్రం ప్రకటిస్తారు.

ఎన్నిక 14వ తేదీ జరుగుతుంది. జిల్లా ప్రజాపరిషద్‌కు 11వ తేదీన పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ హెచ్. ఎస్. బ్రహ్మ తెలియజేశారు. (క)

పర్నూలులో జరిగిన 11వ అంతర్ జిల్లా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టుకు టోర్నమెంటు బహూకరిస్తున్న కేంద్ర పబ్లిక్ అకౌంట్సు కమిటి చైర్మన్ శ్రీ ఇ. అయ్యపరెడ్డి. రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘ అధ్యక్షుడు శ్రీ టి. వి. వెంకటేశ్ చిత్రంలోనున్నారు.

క్రీడారంగం:

టాటా-11 జట్టు విజయం

పూణా, మార్చి 2: ఇక్కడి మొయిదుల్‌హక్ స్టేడియంలో నిన్న జరిగినవన్‌డే క్రికెట్ పోటీలో టాటా-11 జట్టు సునీల్ గవాస్కర్-11 జట్టును నీలు వికెట్ల తేడాలో ఘనవిజయం సాధించింది. టాటా జట్టు కెప్టెన్ దాంద్ రాజపుట్ సెంచరీ చేశాడు.

40 పరిమిత ఓవర్లలో ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ జరిగింది. 39.2 ఓవర్లలోనే టాటా-11 జట్టు 250 పరుగులు సాధించింది.

గవాస్కర్ జట్టు కెప్టెన్ సునీల్ గవాస్కర్ 67 పరుగులు చేశాడు.

టాటా జట్టులోని రవిశాస్త్రి వికెట్ అదిలోనే పడిపోయింది. ఆ తర్వాత రాజపుట్, అలియర్‌నిస్సి, దిలీప్‌వెంగ్‌సర్కార్‌లు విజృంభించి స్కోరుపెంచారు.

రాజపుట్ ప్రతిభావంతంగా ఆడి మ్యాచ్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఇతడు అద్భుతంగా ఆడి నాలుగు వికెట్లు తీసుకున్నాడు.

టాటా జట్టుకు 50వేల రూపాయలు, గవాస్కర్ జట్టుకు రు. 25వేలు పారితోషికం లభించాయి.

వెస్ట్ ఇండీస్ విజృంభణ

ఆక్‌లాండ్, మార్చి 2: న్యూజిలాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో న్యూజిలాండ్‌కు, వెస్ట్‌ఇండీస్‌కు మధ్య జరుగుతున్న క్రికెట్ టెస్ట్ న్యూజిలాండ్‌జట్టుకు ఇబ్బందిగా తయారైంది.

లంచ్‌కు 58 నిమిషాల ముందు భారీ వర్షం రావడంతో ఆట నిలిపివేయబడింది.

న్యూజిలాండ్, వెస్ట్‌ఇండీస్‌ల మధ్య ఇది రెండవ టెస్టు. ఈ టెస్టులో న్యూజిలాండ్ ఓటమి నుంచి తప్పించుకోడానికి వర్షం సహాయ పడగలదని భావిస్తున్నారు.

మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టు ఇండీస్ 418 పరుగులు సాధించి న్యూజిలాండ్ కన్నా 261పరుగులు అధిక్యతలోవుంది. తొమ్మిది వికెట్లు పడిపోయిన తర్వాత వెస్టు ఇండీస్ డిక్లేర్ చేసింది. వర్షం వచ్చే సమయానికి న్యూజిలాండు రెండు వికెట్లకు 17 పరుగులు సంపాదించింది. శ్రీ రోజు ఆట ప్రారంభంలోనే న్యూజిలాండ్ ఒక వికెట్‌ను కోల్పోయింది. ఇండీస్ జట్టులోని మార్షల్ 7 ఓవర్లలో నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. వార్ష ఆరు ఓవర్లలో 12 పరుగులిచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు.

బెర్బిడీస్ మొదటి ఇన్నింగ్స్— 418-9, న్యూజిలాండ్ — 157.

తణుకు పాలిటెక్నిక్ విజయం

కాకినాడ, మార్చి 2: శనివారం నాడిక్కడ జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలలో తణుకు పాలిటెక్నిక్ జట్టు ఆల్‌రౌండ్ విన్నర్సుగా నిల్చింది. ఆంధ్రా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ ఎ. శ్రీరామమూర్తి తెలిపారు.

డబుల్స్‌లో రజాడు పాలిటెక్నిక్ పోడూరు పాలిటెక్నిక్ జంటను ఓడించింది. పోడూరు జంట రన్నర్స్‌గా నిల్చింది. సింగిల్స్‌లో విన్నర్స్, రన్నర్స్ బహుమతి తణుకు పాలిటెక్నిక్‌కే లభించింది.

కాకినాడలో పాలిటెక్నిక్ విద్యార్థుల క్రీడాపోటీలు

కాకినాడ, ఫిబ్రవరి 28: పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రాంతీయ క్రీడాపోటీలను తూర్పుగోదావరిజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. రంగన్ శుక్రవారం నాడిక్కడ ప్రారంభించారు.

ఈపోటీలలో ఆంధ్రవిశ్వవిద్యాలయం క్రిందవున్న 19 పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈపోటీలలో పాల్గొంటున్నారు. మొత్తం 600 మంది క్రీడాకారులు ఇక్కడకు చేరుకున్నారు.

మార్చి 3వ తేదీవరకు పోటీలుజరుగుతాయి. ఆంధ్రాపాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీ ఎ. శ్రీరామమూర్తి ఈపోటీల ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహించారు. శ్రీ ఎ. ఉమామహేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

వి.వి.యం వారి
సంసారం ఒక చదరంగం
దర్శకత్వం: ఎస్.పి.ముత్తురామన్
చిత్రవర్తి, గణేష్‌పాత్రో



VIJAYA
AVM PRODUCTIONS
యం. శరవణన్
యం. బాలసుబ్రమణియన్
యం. ఎస్. గుహన్